ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 09, జులై 2026 16 పేజీలు



# సీతారామ ప్రాజెక్టు మోటార్లు ఆన్

గోదావరి నీటిని ఎత్తి పోస్తున్న మోటార్లు
ఎలినినో ఎక్కిరించిన వేళ....
గల గలా పారుతున్న గంగమ్మ
లక్షలాది ఎకరాలకు అందనున్న సాగు నీరు
కొన.. సాగుతున్న మారెళ్ళపాడు ప్రాజెక్టు పనులు
కళ్ళ ముందు నీళ్లు సాగర్ ఆయకట్టుకు తరలుతున్న వేళ
స్థానిక రైతులకు ఇంకొన్నాళ్ళు ఎదురుచూపులే

అశ్వాపురం,ప్రభాతవార్త,జులై 08

ఎలినినో ప్రభావంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వ్యవసాయ సాగు కష్టమై,రోజురోజుకీ సాగు చేసే కాలం దాటిపోతూ సాగు ప్రశ్నార్థకమైన స్థితిలో క్లిష్టపరిస్థితుల్లో ఉన్న రైతులకు తీపి కబురు దరిచేరింది. దిగువ ప్రాంతానికి వృథాగా పోతున్న లక్ష క్యూసెక్కుల నీటిని కొంతమేరకు ఒడిసిపట్టి ఎలినినో ప్రభావంతో బీడు భూములుగా మిగిలిపోతాయేమోనని అనుకుంటున్న సందర్భం నుండి సీతారామా ప్రాజెక్టు కాలువల ద్వారా గంగమ్మ గలగలా పారుతూ ఆ భూములకు సాగునీరు అందనుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతుల వ్యవసాయానికి


2వ పేజీలో...

వరప్రదాయనిగా రూపొందించి నిర్మించిన సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్ మోటార్లు ఆన్ చేసి గోదావరి నీటిని ఒడిసిపట్టి ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని,వైరా జలాశయానికి




ప్రైవేట్ చిట్టీలు..

2వ పేజీలో...

# రూ. కోట్లలో ఐపీలు

చిట్టిల పేరుతో నమ్మించి గొంతు కోస్తున్నారు..
వడ్డీలు ఆశ చూపి అమాయకుల నడ్డి విరుస్తున్నారు..
ప్రైవేట్ చిట్టి యజమానులు, వ్యాపారస్తుల ఐపిలతో తలలు పట్టుకుంటున్న ప్రజలు..
ప్రైవేట్ చిట్టి లు, ఫైనాన్స్ కంపెనీలు, వడ్డీ వ్యాపారులపై ఉక్కు పాదం మోపుతారా..?

ఇల్లందు, ప్రభాతవార్త :
రోజువారి కూలీలు, ప్రైవేటు ఉద్యోగులు, ఆటో ట్యాక్సీ డ్రైవర్లు, చిరు వ్యాపారులు, ఇతరత్రా ప్రజలు తమ రక్తాన్ని చెమటగా మార్చి డబ్బులు కూడ పెట్టుకుంటుంటారు. కూడా పెట్టుకున్న డబ్బులు చిట్టీలు వేస్తూ, వడ్డీ వస్తుందని ఆశతో అప్పుగా ఇస్తూ కాలం వెళ్ళ దీస్తుంటారు. కూడబెట్టిన డబ్బులు ఆడపిల్లల పెళ్లిళ్లకై, కొడుకుల చదువులకై ఉపయోగపడుతుందని భరోసాతో ఉంటారు. ఎంతో నమ్మకంగా డబ్బుకు భరోసాగా ఉంటారని నమ్మినోలె నిట్ట నిలువునా నమ్మకద్రోహం చేస్తున్నారు. సంవత్సరాలుగా కష్టపడ్డ సొమ్ము దోచుకుంటూ అమాయకుల నడ్డి విరుస్తున్నారు. నమ్మి డబ్బులు దాచి పెట్టుకున్న వారు నమ్మకద్రోహం చేస్తూ రూ. కోట్లు కూడా పెట్టుకున్న తర్వాత నమ్మకద్రోహం చేస్తూ నడ్డి విడుస్తున్నారు..

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క..
జూలై 10న సీఎం సభకు భారీగా రైతులు తరలివచ్చేలా సమగ్ర కార్యాచరణ రూపొందించాలి
తాగునీరు, ఆహారం, వైద్య సౌకర్యాలు కల్పించాలి
ప్రోటోకాల్, భద్రత, పార్కింగ్ ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదు


2వ పేజీలో...

ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త
ఈ నెల 10వ తేదీన ఖమ్మం జిల్లాలో జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. బుధవారం రాత్రి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి జిల్లా అధికారులతో డిప్యూటీ సీఎం సమగ్రంగా

హద్దులు దాటితే సోషల్ మీడియానే ముప్పు
వైరల్ కంటే వాస్తవం ముఖ్యం
గేట్‌కీపర్ లేని సమాచారమే ప్రమాదం
ఒక్క క్లిక్... జీవితానికే మచ్చ
ప్రజల విశ్వాసమే మీడియా బలం
సోషల్ మీడియా వేగం... సమాజానికి భయం
నిజం నిలవాలి... నకిలీ వార్తలు కాదు
డిజిటల్ దూకుడు... నైతికతకు సవాలు
ప్రింట్ మీడియా ప్రాముఖ్యత తగ్గకూడదు
యువత చేతుల్లో డిజిటల్ శక్తి
బాధ్యత లేని పోస్టులు... భారీ నష్టం
సమాజానికి దిక్సూచి కావాలి మీడియావార్త కాదు...
విశ్వసనీయతే ముఖ్యంప్రజాస్వామ్యానికి మీడియానే రక్షణ కవచం





# ప్రజల గుండె చప్పుడే.. మీడియా

టీయూడబ్ల్యూజే(ఐజెయు) సదస్సులో ప్రెస్ అకాడమీ చైర్మన్



2వ పేజీలో...

భద్రాచలం, ప్రభాతవార్త (జూలై 08)
ప్రజల ఆకాంక్షలను, మనోభావాలను మీడియావ్ వెల్లడించాలనీ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె . శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోషల్ మీడియా ప్రజల మనోభావాలను తీర్చలేదని ఆయన అన్నారు. టి యు డబ్ల్యూ జే (ఐజెయు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భద్రాచలంలో "సమాజం పై సోషల్ మీడియా



# ప్రజల గుండె చప్పుడే మీడియా

## మొదటి పేజీ తరువాయి..

ప్రభావం అనే అంశం పై సదస్సు నిర్వహించారు. టియుడబ్ల్యూజే (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాం నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సు లో శ్రీనివాస్ రెడ్డి ముఖ్య వక్త గా ప్రసంగించారు. చట్టం పరిధిలోకి రాని సోషల్ మీడియా పరిధి హద్దులు దాటితే ప్రమాదకరమని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలు ప్రభావం మంచి చెడులను నిర్దేశించే విధంగా తయారైందని ఇది అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. డిజిటల్ యుగంలో అసలైన జర్నలిస్టులు చట్ట పరిధిలోకి వస్తారని సోషల్ మీడియా ప్రతినిధులు చట్టం పది దాటి పనిచేస్తారని, వారికి గేట్ కీపర్ లేని కారణంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే అది సమాజానికి మంచిది కాదని అన్నారు. సమాజం మారుతున్న క్రమంలో ప్రచార సాధనాలలో మార్పులు సంభవించి చోటు చేసుకున్న పరిణామాలు ఇదే తరహాలో మునుముందు ఉంటాయనుకుంటే పొరపాటు అవుతుందని అన్నారు.ఫోన్ చేతిలో ఉంటే ప్రపంచాన్ని చూడొచ్చని, సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్న క్రమంలో మంచి చెడులను పరిగణలోకి తీసుకునే ఆలోచన పెరగకపోతే అది సమాజంపై విష ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. పత్రికల స్థానాన్ని ఎలక్ట్రానిక్ మీడియా మింగేసిన క్రమంలో యూరప్‌లో పత్రికల మనుగడఅంతరించి పోయిందని తెలిపారు. ఈపరిస్థితి మనదేశంలో కూడా వచ్చే అవకాశం లేకపోలేదని స్పష్టం చేశారు. నిరక్షరాస్యత ఎక్కువగా ఉండటం వలన ఈ పరిణామం చోటు చేసుకుంటుందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో డిజిటల్ యుగం సమాజాన్ని ఏలుతుందని ఇదే ఫైనల్ అవుతుందని అనుకుంటే పొరపాటు అవుతుందని అన్నారు. 2025 వరకు 14 ఇంటర్నెట్ కలెక్షన్లు ఉన్నాయని అత్యధికులు 44 ఏళ్ల లోపు వారే ఎక్కువగా దీని ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. ఇంటర్నెట్ను వీక్షించే వారిలో 16 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల వరకు ఉన్నవారు 33 శాతం మంది ఉన్నారని పేర్కొన్నారు. ఇంటర్నెట్ ద్వారా వ్యక్తిగత కమ్యూనికేషన్ పెంచుకోవచ్చని, కోట్లాదిమందికి సమాచారం అందించే శక్తి డిజిటల్ మీడియాకు వచ్చిందన్నారు. ఇదే ఇంటర్నెట్ ఒక్క సెకండ్లో వ్యక్తిని అప్రతిష్టపాలు చేసే అవకాశం కూడా ఉందని తెలిపారు . భక్తుల అంతరంగిక అంశాలను బయటపడేందుకు డిజిటల్ మీడియా ను ఉపయోగిస్తున్నారని తెలిపారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రజలు ఆశించిన రీతిలో వార్తలు రాని కారణంగా సోషల్ మీడియాను ఆశ్రయిస్తున్న పరిస్థితి ప్రస్తుతం మనం చూస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాం నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సు లో శ్రీనివాస్ రెడ్డి ముఖ్య వక్త గా ప్రసంగించారు. చట్టం పరిధిలోకి రాని సోషల్ మీడియా పరిధి హద్దులు దాటితే ప్రమాదకరమని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలు ప్రభావం మంచి చెడులను నిర్దేశించే విధంగా తయారైందని ఇది అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. డిజిటల్ యుగంలో అసలైన జర్నలిస్టులు చట్ట పరిధిలోకి వస్తారని సోషల్ మీడియా ప్రతినిధులు చట్టం పది దాటి పనిచేస్తారని, వారికి గేట్ కీపర్ లేని కారణంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే అది సమాజానికి మంచిది కాదని అన్నారు. సమాజం మారుతున్న క్రమంలో ప్రచార సాధనాలలో మార్పులు సంభవించి చోటు చేసుకున్న పరిణామాలు ఇదే తరహాలో మునుముందు ఉంటాయనుకుంటే పొరపాటు అవుతుందని అన్నారు.ఫోన్ చేతిలో ఉంటే ప్రపంచాన్ని చూడొచ్చని, సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్న క్రమంలో మంచి చెడులను పరిగణలోకి తీసుకునే ఆలోచన పెరగకపోతే అది సమాజంపై విష ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. పత్రికల స్థానాన్ని ఎలక్ట్రానిక్ మీడియా మింగేసిన క్రమంలో యూరప్ లో పత్రికల మనుగడఅంతరించిపోయిందని తెలిపారు. ఈపరిస్థితి మనదేశంలో కూడా వచ్చే అవకాశం లేకపోలేదని స్పష్టం చేశారు. నిరక్షరాస్యత ఎక్కువగా ఉండటం వలన ఈ పరిణామం చోటు చేసుకుంటుందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో డిజిటల్ యుగం సమాజాన్ని ఏలుతుందని ఇదే ఫైనల్ అవుతుందని అనుకుంటే పొరపాటు అవుతుందని అన్నారు. 2025 వరకు 14 ఇంటర్నెట్ కలెక్షన్లు ఉన్నాయని అత్యధికులు 44 ఏళ్ల లోపు వారే ఎక్కువగా దీని ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. ఇంటర్నెట్ను వీక్షించే వారిలో 16 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల వరకు ఉన్నవారు 33 శాతం మంది ఉన్నారని పేర్కొన్నారు. ఇంటర్నెట్ ద్వారా వ్యక్తిగత కమ్యూనికేషన్ పెంచుకోవచ్చని, కోట్లాదిమందికి సమాచారం అందించే శక్తి డిజిటల్ మీడియాకు వచ్చిందన్నారు. ఇదే ఇంటర్నెట్ ఒక్క సెకండ్లో వ్యక్తిని అప్రతిష్టపాలు చేసే అవకాశం కూడా ఉందని తెలిపారు. భక్తుల అంతరంగిక అంశాలను బయటపడేందుకు డిజిటల్ మీడియా ను ఉపయోగిస్తున్నారని తెలిపారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రజలు ఆశించిన రీతిలో వార్తలు రాని కారణంగా సోషల్ మీడియాను ఆశ్రయిస్తున్న పరిస్థితి ప్రస్తుతం మనం చూస్తున్నామని తెలిపారు. ఐ జెయు జాతీయ సెక్రెటరీ జెనరల్ సోమసుందర్, ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకటరావు, పాయం వెంకటేశ్వర్లు, పట్టణ ప్రముఖులు పాకాల దుర్గా ప్రసాద్, ఐ జె యు నేషనల్ కౌన్సిల్ సభ్యులు బివి రమణా రెడ్డి, టి యు డబ్ల్యూ జే (ఐ జె యు ) రాష్ట్ర కమిటీ సభ్యులు వేణు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, జాగు వెంకటరత్నం, కార్యదర్శి జునుమాల రమేష్, కోశాధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు మోటార్లు ఆన్

## మొదటి పేజీ తరువాయి..

సాగర్ ఆయకట్టుకు సాగునీటిని తరలిస్తున్నారు. మంగళవారం రాత్రి ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు అశ్వాపురం మండలంలోని బి.జీ కొత్తూరు వద్ద నిర్మించిన పంప్ హౌస్ లోని మోటార్లను ఆన్ చేసి గోదావరి నీటిని ఎత్తి పోస్తున్నారు. ఇలా ఎత్తిపోసిన నీరు సీతారామ ప్రాజెక్టు కాలువల ద్వారా పూసుగుడెం పంపు హౌస్ 2 కు చేరుకుంటాయి.అక్కడనుండి మళ్ళీ మోటార్లను ఆన్ చేసి నీటిని లిఫ్ట్ చేసి కాలువల ద్వారా పంపు హౌస్ 3 కమలాపురానికి చేరుకుంటాయి. ఇక్కడి నుండి ఇప్పటికే కిలోమీటర్ల మేరా సిద్ధం చేసిన కాలువల ద్వారా వైరా జలాశయానికి తరలిస్తున్నారు.ఈ నీటి ద్వారా వైరా ఆయకట్టు తో పాటు తల్లాడ,కల్లూరు,పెనుబల్లి, వెంసూరు, మధిర,ఎర్రుపాలెం,తదితర మండలాల్లో సుమారు1.25 లక్షల ఎకరాలకు సాగునీరు అందనుంది.పంప్ హౌస్ నిర్మాణంలో భాగంగా ఏర్పాటుచేసిన ఆరు మోటార్లలో భాగంగా ఒక మోటార్ ను వినియోగించి 1500 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోసి తరలిస్తున్నారు.వరప్రదాయని గా మారిన సీతారామ ప్రాజెక్టు ఎలినినో వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన పరిస్థితుల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులకు ఈ సీతారామ ప్రాజెక్టు వరప్రదాయని గా బీడు భూములను సాగు భూములుగా మార్చి ఆపత్కాలంలో ఉన్న రైతులకు భరోసా గా ఈ సీతారామ ప్రాజెక్టు చరిత్రలో మిగిలిపోనుంది. ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతో పాటు మహబూబాబాద్ జిల్లా రైతాంగానికి కూడా సాగునీరు అందించే లక్ష్యంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు పనులు కొన్ని మిగిలిపోవటంతో భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లా రైతాంగ భూములకు సాగునీరు అందించటానికి ఇంకా కొంత సమయం పడుతుంది.తలాపున పారుతున్న గోదారిఈ ప్రాంత భూములు మాత్రం ఎడారి.అశ్వాపురం మండలంలో కుమ్మరిగూడెం వద్ద గోదావరి నది నుండి దిగువకు వృథా గా పోతున్న నీటిని ఒడిసిపట్టి సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీళ్లను పంట పొలాలకు మళ్ళించే ప్రయత్నంలో భాగంగా నిర్మించిన సీతారామ ప్రాజెక్టు కు భూములను ఈ ప్రాంత రైతులు తమ భూములు పోతున్నా, సాటి రైతులకు ఈ ప్రాంతానికి, తాగునీరు అందుతున్న ఆశతో ఉదార స్వభావంతో భూములను ప్రాజెక్టు నిర్మాణానికి ఇచ్చారు. కానీ సీతారామ ప్రాజెక్టు కాలువల ద్వారా తలాపున గోదారి తరలించుకుపోతున్నా ఈ ప్రాంత రైతుల భూములు ఎడారి చందంగా ఈ భూములకు మాత్రం చుక్కనీరు అందలేదు. ఈ ప్రాంత రైతాంగం కోసం 2023వ సంవత్సరంలో నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టు గత సంవత్సరకాలం కింద నుండి ఊపందుకుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యేదాకా ఈ ప్రాంత రైతుల భూములకు నీరందే పరిస్థితి కనపడటం లేదు.మంత్రి తుమ్మల,ఎమ్మెల్యే పాయం నిత్య పర్యవేక్షణ. ఈ ప్రాంత రైతాంగానికి నీరందించాలనే ఉద్దేశంతో నిర్మించ తలపెట్టిన మారెళ్ళపాడు ప్రాజెక్టు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పినపాక శాసనసభ్యులు నిత్య పర్యవేక్షణతో శరవేగంగా నిర్మాణం పూర్తి చేసుకుంటుంది.

ఇటీవల తుమ్మల నాగేశ్వరరావు ఈ ప్రాజెక్టును సందర్శించిన సందర్భంలో ఆగస్టు 15 కల్లా ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ క్రమంలో పనులలో వేగం పెంచుకొని త్వరలోనే ఈ ప్రాంతంలోని తుమ్మలచెరువు ఎర్రబొక్కల చెరువు, చింతలచెరువులకు,తద్వారా తదితర ప్రాంతాల రైతులకు మండలాల రైతులకు సాగునీరిందే అవకాశం కలదు.ఇంకోన్నాళ్ళు ఎదురుచూపులు తప్పేటట్లు లేవు.ఇటువంటి కరువుకాలంలో రైతులను నష్టపోకుండా ప్రాజెక్టును తొందరగా నిర్మాణం పూర్తి చేసి సాగు నిర్వహించాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## మొదటి పేజీ తరువాయి..

సమీక్షించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ.. రైతు భరోసా పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వం రికార్డు సమయంలో రూ. 9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి సభ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో రైతులు హాజరయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో కార్యాచరణ రూపొందించాలని సూచించారు.ప్రతి గ్రామం నుంచి ఎంతమంది రైతులు హాజరవుతారు, వారిని ఏ మార్గంలో ప్రయాణించాలి అనే అంశాలను ముందుగానే ఖరారు చేసి అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామం నుంచి రైతులు తరలివచ్చేందుకు ఆర్టీసీ బస్సులు తప్పని సరిగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. మండలాల వారీగా వాహనాల పార్కింగ్ ప్రదేశాలను నిర్ణయించి, సభా ప్రాంగణానికి ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను రూపొందించాలని తెలిపారు. సభా ప్రాంగణంలోని ప్రతి గ్యాలరీ వద్ద అధికారులు, సిబ్బందిని నియమించి నిరంతరంగా త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సభా ప్రాంగణం, రాకపోకల మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు, ప్రవేశ, నిష్క్రమణ ఏర్పాట్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని సూచించారు.త్రాగునీటి కేంద్రాలను ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారో అధికారులు మ్యాప్ ద్వారా వివరించారు. భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యే నేపథ్యంలో పారిశుధ్య ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని, తగినన్ని మొబైల్ టాయిలెట్లను నీటి సౌకర్యంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సభా ప్రాంగణంలో అత్యవసర వైద్య సేవల కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, జిల్లా అధికారులు, పోలీసు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ చిట్టీలు.. రూ. కోట్లలో ఐపీలు

## మొదటి పేజీ తరువాయి..

### ప్రైవేట్ చిట్టీల పేరుతో

లైసెన్సులు లేకున్నా తెలిసినవారిని నమ్మకంతో చిట్టీలు వేస్తే జేబులకు చిల్లులు పెడుతున్నారు. ఇక అధిక వడ్డీల ఆశలు చూపి రూ.లక్షలు కాజేస్తున్నారు. ప్రైవేటు చిట్టి, వడ్డీ, ఫైనాన్స్ వ్యాపారస్తుల ఉచ్చులో పడి ఉమ్మడి జిల్లాలో ఎంతోమంది లక్షల్లో పోగొట్టుకున్నారంటే అతిశయోక్తి కాదు. తాము దాచుకున్న సొమ్ము తిరిగి రాదని అమాయకులు పలువురు నిస్సహాయతతో నీరుగారి పోతున్నారు. ఇల్లందులో అనుమతులు లేని ప్రైవేట్ చిట్టిలు నడపరాదని తెలిసిన కొంతమంది యదేచ్ఛగా నమ్మకంగా రోజువారి, వారం, 15 రోజులు, నెలవారి చిట్టి లను నడుపుతున్నారు. ఇలా గతంలో ఎంతోమంది చిట్టిలను నడిపి కొల్లగొట్టిన సొమ్మును బినామీల పేరుపై మార్చి నష్టాల పేరుతో ఐపీలు సైతం పెట్టారు. అంతేకాకుండా బడా వ్యాపారులు, వడ్డీ వ్యాపారులు పేద మధ్యతరగతి ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని నమ్మిన వారి దగ్గర నుంచి రూ లక్షలు తీసుకుని ఐపీ నోటీసులతో అడ్డంగా డబ్బులు కూడా పెట్టుకుంటున్నారు. చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకుని ప్రజల రక్తాన్ని జలగల కంటే ఘోరంగా పీల్చేస్తున్నారు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. తిని తినక రూపాయి రూపాయి కూడ పెట్టుకున్న సొమ్మును నమ్మినోడే దోచుకుంటే ఏం చేయాలో తెలియని దుస్థితిలో అమాయకులు లబోదిబోమంటున్నారు. తమ కష్టార్జితాన్ని ఇవ్వాలని పోతే ఐపీ నోటీసులు ఇంటికి పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### చట్ట వ్యతిరేక వ్యాపారాలపై ఉక్కు పాదం మోపరా..?

అమాయక ప్రజలు రాత్రింబవళ్లు రక్తాన్ని చెమటగా మార్చి సంపాదించిన సొమ్మును గద్దల్ల ఎగురవేసుకుపోతున్న మోసగాళ్లపై ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చట్ట వ్యతిరేకంగా ప్రైవేట్ చిట్టి లను, వడ్డీ వ్యాపారాలను, ప్రైవేట్ ఫైనాన్స్లను నడుపుతూ కోట్లు కొల్లగొడుతున్న నమ్మకద్రోహులపై నిఘ పెట్టి బడటం పట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇదే ప్రైవేట్ చిట్టీలు, ఫైనాన్స్ కంపెనీలపై గతంలో ఉమ్మడి జిల్లా ఎస్పీగా పని చేసిన రంగనాథ్ ఆకస్మిక దాడులు నిర్వహించి ఆట కట్టించారు. ప్రస్తుతం ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంతో అనేక మంది అమాయకులు ప్రైవేట్ సిటీల రూపంతో, అధిక వడ్డీల పేరుతో ఆశపడే అమాయకుల కష్టార్జితాన్ని రూపాయి పెట్టుబడి లేకుండా దోచుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో ఇటువంటి చట్ట వ్యతిరేక వ్యాపారాలపై ఉక్కు పాదం మోపాల్సిన అవసరం, పేదల సొమ్ముకు భరోసా కల్పించాల్సిన ఆవశ్యకత పోలీసులపై ఎంతైనా ఉంది.

### లైసెన్స్ లేని చిట్టీలు, వడ్డీ వ్యాపారులపై చట్టరీత్య చర్యలు: తాటిపాముల సురేష్ సిఐ, ఇల్లందు.



లైసెన్స్ లేని ప్రైవేట్ చిట్టి లు, వడ్డీ వ్యాపారాలు, ఫైనాన్స్ కంపెనీలు నడిపిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటాం. అమాయక ప్రజలు అనుమతులు లేని చిట్టీలు, వడ్డీ, ఫైనాన్స్ వ్యాపారాలు నమ్మి మోస పోవద్దు. అమాయక ప్రజలను మోసం చేసే లైసెన్స్ లేని చిట్టి వ్యాపారులపై ఉక్కు పాదం మోపుతాం.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఖమ్మం వైద్య విభాగం,జూలై 8 (ప్రభాతవార్త)**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు.జ్వరం, జలుబు, దగ్గు లేదా ఇతర అనారోగ్య లక్షణాలు రెండు నుంచి మూడు రోజుల పాటు కొనసాగితే వాటిని ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)ను సందర్శించి వైద్య పరీక్షలు చేయించు కోవాలని కలెక్టర్ తెలిపారు. స్వీయ చికిత్సకు పాల్పడకుండా వైద్యుల సూచనల మేరకు చికిత్స తీసుకోవడం ద్వారా వ్యాధులు తీవ్రం కాకుండా నివారించవచ్చని అన్నారు.సీజనల్ వ్యాధుల నివారణలో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండే పరిస్థితులను పూర్తిగా నివారించాలని, నిల్వ నీటిలోనే దోమలు వృద్ధి చెంది డెంగీ, మలేరియా, చికన్‌గున్యా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఇళ్లలో ఉపయోగించకుండా ఉన్న పాత టైర్లు, పాత ఎయిర్ కూలర్లు, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, డబ్బాలు, బకెట్లు, ఇతర పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా తరచూ పరిశీలించి శుభ్రం చేయాలని సూచించారు. ఇంటి నీటి ట్యాంకులను కూడా క్రమం తప్పకుండా శుభ్రం చేయడంతో పాటు మూతలు వేసి ఉంచాలని తెలిపారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు, స్థానిక సంస్థలు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు.జ్వరం, జలుబు, ఒళ్లునొప్పులు, తలనొప్పి లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి లేదా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్య సేవలు పొందాలని, ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించడం ద్వారా తమ కుటుంబాన్ని, సమాజాన్ని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా కాపాడవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# బిసి విద్యార్థులకు ఉపకారవేతనాలు మంజూరు

<u>అశ్వారావుపేట రూరల్, జూలై 8 ప్రభాతవార్త:</u>

మండల కేంద్రం అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 8,9,10 తరగతులు చదువుతున్న బిసి విద్యార్థులకు ప్రీ మెట్రిక్ ఉపకా



వేతనాలు మంజూరు అయినవి. గత విద్యా సంవత్సరంలో 43 మంది బి.సి విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా వారి బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం నుండి రు. 4000 లు జమ అయ్యాయని పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు పి హరిత తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అనేక సౌకర్యాలను కల్పిస్తుందని వీటిని విద్యార్థులు వినియోగించుకోవాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో కూడా విద్యార్థులను రెన్యువల్ చేయనున్నట్లు తెలిపారు. ఉపకార వేతనాలు మంజూరు అయిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు హరిత, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# పొదుపు పథకాలపై అవగాహన

<u>దమ్మపేట, జూలై 8 ప్రభాతవార్త:</u>

మండల పరిధిలోని లింగాలపల్లి గ్రామంలో పోస్టాఫీస్ అందిస్తున్న వివిధ సేవలు, పొదుపు పథకాలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ మాలోత్ వీరన్న పాల్గొని మాట్లాడుతూ భారత తపాలా శాఖ ప్రజలకు అనేక రకాల పొదుపు, బీమా, ఆర్థిక సేవలను అందిస్తోందని తెలిపారు. పోస్టాఫీస్ సేవింగ్స్ అకౌంట్, రికరింగ్ డిపాజిట్ (ఆర్‌డీ), టైమ్ డిపాజిట్ (టీడీ), మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ (ఎంఐఎస్), సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్సీఎసఎస్), పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్), సుకన్య సమృద్ధి యోజన, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (పీఎలఐ), గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (ఆర్‌పీఎలఐ) వంటి పథకాల ద్వారా ప్రజలు భద్రంగా పెట్టుబడులు పెట్టి మంచి ప్రయోజనాలు పొందవచ్చని వివరించారు. గ్రామీణ ప్రజలు పోస్టాఫీస్‌లో అందుబాటులో ఉన్న సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకుని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పారావు, చాప రాఘవయ్య, కార్యదర్శి మాలోత్ రాంబాబు, టి.గిరిబాబు, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్, ఎన్.శ్రీను, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

# వైయస్ ఆశయాలను కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డి

**సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమై దయానంద్ వెల్లడి..**

<u>తల్లాడ జులై 8: ప్రభాత్ వార్త</u>

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమై దయానంద్ అన్నారు బుధవారం తల్లాడ లో వైఎస్ జయంతి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగునూరి లక్షి మ్రెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాఘమై మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి తో కలిసి కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను రాయలసీమకు చెందిన వ్యక్తినని రాజశేఖర్ రెడ్డిని చూస్తూ పెరిగానని రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రస్తుత ముఖ్యమంత్రి కొనసాగిస్తున్నారని ఈ నెల 10వ తేదీన ముఖ్యమంత్రి చింతకాని మండలానికి వస్తున్న సందర్భంగా తల్లాడ మండలం నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సత్తుపల్లి సత్తా చాటాలని కోరారు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు ఆశీర్వదించినప్పుడే కొత్త పథకాలకు రూపకల్పన చేయడం జరుగుతుందని ప్రజల ఆశీస్సులు లేకుండా ఏ కార్యక్రమం విజయవంతం కాదని అన్నారు గత వారం రోజుల నుండి రైతులకు పెట్టుబడులకు సహాయం చేయడం జరుగుతుందని రైతులే అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ ఎం గంగరాజు గోవింద శ్రీనివాసరావు రెడ్డి జక్కంపూడి కిషోర్ రాయల రాము వేమిరెడ్డి కృష్ణారెడ్డి తుమ్మలపల్లి రమేష్ పినపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు కొత్త వెంకటగిరి సర్పంచ్ దీవెన వెంకటేశ్వరరావు తోటరామారావు మారెళ్ళ మల్లికార్జునరావు వేమిరెడ్డి వెంకటనారాయణ రెడ్డి పొట్టేటి జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే సత్తుపల్లి అగ్రస్థానం

## ఎమ్మెల్యే వెల్లడి

<u>తల్లాడ జులై 8 ప్రభాతవార్త</u>

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే సత్తుపల్లి నియోజకవర్గ అగ్రస్థానంలో ఉందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమై దయానంద్ వెల్లడించారు బుధవారం పంచాయతీ శివారు నారాయణపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వం గృహ నిర్మాణ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ పేరుతో ఒక్కో ఇంటికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయగా లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వు కనిపిస్తుందని తద్వారా లబ్ధిదారులు కూడా ఇండ్లు నిర్మించుకోవడంతో ప్రభుత్వం కూడా వెంటనే ఖాతాల్లో డబ్బు జమ చేస్తుందని తద్వారా ఇండ్లు నిర్మించడంలో నియోజకవర్గ ప్రథమ స్థానంలో నిలిచిందని గుర్తు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారులను సన్మానించగా లబ్ధిదారులు కూడా ఎమ్మెల్యేకు బొట్టుపెట్టి చీర సారలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుల తో పాటు తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి వాణిశ్రీ ఏఈ ఆస్మా నాయకులు పాల్గొన్నారు





# ప్రభుత్వ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

**విద్యార్థి సంఘాల డిమాండ్**

**వైరా నియోజకవర్గ కేంద్రంలో జార్జిరెడ్డి పి డి ఎస్ యు -ఏ ఐ ఎస్ ఏ -బి ఎస్ ఎఫ్ ఐ - ఎం ఎస్ ఎఫ్ (ముస్లిం స్టూడెంట్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో ప్రదర్శన**

<u>వైరా టౌన్ జూలై 8 (ప్రభాతవార్త)</u>

ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వైరా నియోజకవర్గ కేంద్రంలో జార్జిరెడ్డి పి డి ఎస్ యు, ఏ ఐ ఎస్ ఏ, బి ఎస్ ఎఫ్ ఐ, ఎం ఎస్ ఎఫ్ (ముస్లిం స్టూడెంట్ ఫెడరేషన్) విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు జమ్మి అశోక్, మంద సురేష్, దాసరి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సమస్యల పట్ల నిరక్ష య్ వైఖరిని వీడి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, పాఠశాలలు మరియు హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, విద్యుత్ తదితర సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన "యంగ్ ఇండియా కిట్" ను ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ తక్షణమే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. యంగ్ ఇండియా కిట్‌లో విద్యార్థులకు అవసరమైన టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్, జ్యామెట్రీ బాక్స్, పెన్, పెన్సిల్, టైబెల్ట్, ఐడీ కార్డు, షూస్, సాక్స్, పి టి డ్రస్, ట్రాక్ సూట్, జాకెట్, రెయిన్ కోట్, వ్యక్తిగత పరిశుభ్రత సామగ్రి తదితర అవసరమైన వస్తువులను పూర్తిస్థాయిలో అందించాలని కోరారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, లేకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు.ప్రధాన డిమాండ్లు:1 ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్ల సమస్యలను పరిష్కరించాలి.2 ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి. 3 పాఠశాలలు, హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలి. 3 హాస్టళ్లలో నాణ్యమైన భోజనం, పరిశుభ్రతను నిర్ధారించాలి.4 యంగ్ ఇండియా కిట్లను విద్యార్థులందరికీ వెంటనే పంపిణీ చేయాలి.5 టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్, జ్యామెట్రీ బాక్స్, ట్రాక్ సూట్, షూస్, జాకెట్ తదితర సామగ్రిని పూర్తిస్థాయిలో అందించాలి.ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి (పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి), రాము (బి ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి), సిహెచ్ అజయ్, ఏ ఐ ఎఫ్ఏ నాయకులు నవీన్, గోపి, సాయి తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.







# దుప్పి మాంసం కేసులో ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష

<u>కొత్తగూడెం లీగల్, జూలై 8 ప్రభాతవార్త:</u>

దుప్పి మాంసం కేసులో ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కే.సాయి శ్రీ బుధవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు... 2021 జులై 16 రాత్రి ములకలపల్లి మండలం చాపరాపల్లి శివారు చెరువు వద్ద ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఏ.మల్లికార్జున్ రావు దుప్పి మాంసం తోటి ఉన్న ఇద్దరు వ్యక్తులు తన్నీరు లోకేష్, పసుపులేటి నాగేంద్రబాబులను విచారించగా చాపరాల పల్లి శివారు చెరువు వద్ద వెళ్లగా దుప్పి మాసంతో కొంతమంది వ్యక్తులు పరారయ్యారని తన్నీరు లోకేష్ పసుపులేటి నాగేంద్రబాబు లను విచారించగా జబ్బూరి నాగేశ్వరరావు, తన్నీరు లోకేశ్వరరావు, తన్నీరు వెంకటేశ్వరరావు, మాచినేని నాగేశ్వరరావు, పసుపులేటి నాగేంద్రబాబు, నల్లమోతు రాజేష్ భూక్య శ్రీను, బానోతు బాలాజీ నాయక్, కంచు భూషయ్య లు మాంసంతో కనపడకుండా వెళ్లిపోయారని ఫిర్యాదు చేయగా అప్పటి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పి. రవి కిరణ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో ఐదుగురు సాక్షులను విచారించారు. కోర్టులో రామచంద్రపురం కు చెందిన జబ్బూరి నాగేశ్వరరావు, కంచు భూషయలకు పై నేరం రోజు అయినది. వారిద్దరికీ ఒక సంవత్సరం జైలు శిక్షతోపాటు రు.5000 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. పై వారిలో మిగతా ఏడుగురిపై నేరం రుజువు కానందున కేసు కొట్టివేశారు. ప్రాసెక్యూషన్ ను ఏ.పి.పి. అనిల్ కుమార్ నిర్వహించారు. ఫారెస్ట్ శిక్షణ ఆఫీసర్ ముత్తయ్య, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కల్పనలు సహకరించారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఆశీర్వాద సభకు తరలిరావాలి**

**మండల అధ్యక్షుడు తోటకూరి**

<u>కారేపల్లి, జులై 8 ప్రభాతవార్త</u>

ప్రజా ప్రభుత్వం నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే లక్ష య్ంగా పనిచేస్తుందని ఆశీర్వాద సభకు భారీగా ప్రజలు తరలిరావాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం తోటకూరి రాంబాబు అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, సీనియర్ నాయకులు తలారి చంద్ర ప్రకాష్ లు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం కుంటుప డిందని,కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని అందులో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభకు మండలం నుండి భారీ సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి నాయక్,మాజీ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్,సర్పంచ్ మేదరి టోనీ,వాంకుడోత్ హనుమంతు, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, యాకూబ్ అలీ,షఫీ,మజీద్‌పాషా,తాజుద్దీన్,రమేష్,ఆదేర్ల రాములు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రి రోగులను మభ్యపెట్టి ప్రైవేట్ ఆసుపత్రులకు తరలిస్తే కఠిన చర్యలు

**- అధిక ఛార్జీలు వసూలు చేసినా సహించేది లేదు**

**- అంబులెన్స్ యజమానులు, డ్రైవర్లకు ఎంవిఐ**

**సంగం వెంకట పుల్లయ్య**



భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త:



భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను మభ్యపెట్టి, తప్పుదోవ పట్టించి ఇతర ప్రాంతాల్లోని ప్రైవేట్ ఆసుపత్రులకు తరలిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని భద్రాచలం మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య హెచ్చరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ బి. రోహిత్ రాజు ఆదేశాల మేరకు, జిల్లా రవాణా శాఖాధికారి వి. వెంకట రమణ సూచనలతో బుధవారం భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో రవాణా శాఖ, పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రైవేట్ అంబులెన్స్ యజమానులు, డ్రైవర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవీఐ వెంకట పుల్లయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రి నుంచి రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు మభ్యపెట్టి తరలిస్తున్నట్లు తమకు ఫిర్యాదులు అందాయని, అందుకే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోగులు లేదా వారి కుటుంబ సభ్యుల అజ్ఞానాన్ని ఆసరాగా చేసుకుని అధిక అంబులెన్స్ ఛార్జీలు వసూలు చేయడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి ముందు అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్లు ఫారూక్, రాజశేఖర్ రెడ్డి ప్రైవేట్ అంబులెన్స్‌లపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. వాహనాల రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పర్మిట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ ధ్రువీకరణ పత్రం, మరియు డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్సులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రవాణా, పోలీసు శాఖల సిబ్బంది కానిస్టేబుళ్లు ప్రవీణ్, నవీన్, హోం గార్డు భీముడుతో పాటు అంబులెన్స్ యజమానులు జస్వంత్, రామకృష్ణ, దైవియా ప్రసాద్ పాల్గొన్నారు.




# విద్యుత్ సంస్థ ఆధ్వర్యంలో మానవసేవే మాధవ సేవ కార్యక్రమం ప్రారంభం

**- నెలకు రూ.40 వేల ఆర్థిక సాయం అందజేత**

**- ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్ఈ జి.మహేందర్**

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:



ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ప్రత్యేక చొరవతో, విద్యుత్ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన మానవ సేవే మాధవ సేవ కార్యక్రమం బుధవారం భద్రాచలంలో ఘనంగా ప్రారంభమైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్.ఈ) జి.మహేందర్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, సేవా కార్యక్రమాలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఈ జి.మహేందర్ మాట్లాడుతూ.. సమాజంలో నిరాదరణకు గురైన వారికి, అత్యంత పేద వర్గాలకు చేయూత అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఇందులో భాగంగా భద్రాచలానికి చెందిన సరోజినీ చారిటబుల్ ట్రస్ట్ కు నెలకు రూ.20,000, అలాగే న్యూ పాల్వంచకు చెందిన శాంతి వెల్ఫేర్ అసోసియేషన్ ఫర్ డెఫ్ బ్లైండ్ అండ్ హ్యాండిక్యాప్డ్ స్కూల్ కు నెలకు రూ.20,000 చొప్పున.. మొత్తం రూ.40,000 ఆర్థిక సాయాన్ని ప్రతి నెలా అందించనున్నట్లు ప్రకటించారు. విద్యుత్ సంస్థలోని ఉద్యోగులందరూ కలిసి, తమ వేతనం నుండి ప్రతి నెలా కొంత మొత్తాన్ని పక్కన పెట్టి ఈ నిధిని సమకూరుస్తున్నారని ఆయన వెల్లడించారు. ఈ గొప్ప సంకల్పానికి ముందుకు వచ్చిన సంస్థ అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిని ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డీఈ జీవన్ కుమార్, ఎస్ఏఓ శ్రీధర్, ఏఏఓ సత్యనారాయణ, శ్రీలక్ష్మి ్ర, ఏఈలు రాజారావు, జ్యోతి, రోహిణి, వెంకట్రాజు, ఉదయ్, రామకృష్ణ, చౌదరి, లక్ష్మి ్ర, షాబీర్, కేనాడి, వసంత వాణి, గోవర్ధన్, అభిలాష్, సాయి, కుమార్, శ్రీనివాస్, త్రినాథ్ రెడ్డి, జగదీష్, రాజు, బాలరాజు, యుగంధర్ తదితర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు పాలాభిషేకం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఖరీఫ్ పంట పెట్టుబడి సహాయం కొరకు రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో సకాలంలో వేసినందుకు బుధవారం బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటానికి బూర్గంపహాడ్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పూలపెల్లి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల కోసం గతంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందని, సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తుందని, రైతులకు ఉచిత కరెంటు ఇస్తుందని రైతును రాజు చేయడమే ఈ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి ధన్యవాదములు తెలియజేశారు.

# దాశరథి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**- రాష్ట్ర మంత్రికి వినతి పత్రం సమర్పించిన ధర్మాచార్య పిలక నాగేందర్ రెడ్డి**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



తెలంగాణ సాహితీయోధుడు పద్య రచన కావ్య పితామహుడు దాశరథి కృష్ణమాచార్య 101 వ జయంతి జూలై 22 తేదీన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని దుమ్ముగూడెం మండలం లక్ష్మీ ్రనగరం గ్రామానికి చెందిన తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్య పిలక నాగేందర్ రెడ్డి రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణ కర్మగారాల శాఖ భూగర్భ గనులు శాఖ మంత్రి జి వివేక్ వెంకటస్వామి ని కలిసి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు హైదరాబాదులోని గాంధీభవన్లో ప్రజలతో ముఖాముఖి మంత్రి అనే కార్యక్రమానికి నాగేందర్ రెడ్డి బుధవారం హాజరై మంత్రికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు దాశరథి కృష్ణమాచార్య పేరిట సాహిత్య కళా రంగాల్లో కృషి చేసిన వారికి అవార్డులు ప్రకటించాలని దాశరథి 100వ జయంతి రోజున మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని ఆయన వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు అలాగే 2027 సంవత్సరంలో జరిగే గోదావరి పుష్కరాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం గ్రామం వద్ద గోదావరి నది ఒడ్డున ఉన్న నందుల రేవును అభివృద్ధి చేయుటకు అత్యధిక నిధులు కేటాయించాలని పంచరామ క్షేత్రాలలో ఒకటైన దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శ్రీ ఆత్మరామచంద్ర స్వామి వారి దేవాలయాన్ని అభివృద్ధి చేసి ప్రాచుర్యంలోకి తేవాలని అలాగే దేవాలయానికి చెందిన భూములు అన్యాక్రాంతం అయ్యాయని వాటిని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు స్వాధీన పరచుకోవాలని ఆయన మంత్రికి విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా వైఎస్సార్ జయంతి

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు దుమ్ముగూడెం మండల కేంద్రం లక్ష్మీ ్రనగరంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేకును కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు వైయస్సార్ ఆశయాలను కొనసాగిద్దామని నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ మాట్లాడుతూ వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి పేదవాడి జీవితంలో వెలుగు నింపారని కొనియాడారు వైయస్సార్ అంటేనే ప్రజా సంక్షేమం పేదవాడి బిడ్డ చదువు కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆరోగ్యశ్రీ ఇంటి కల నెరవేర్చిన ఇందిరమ్మ ఇళ్లు రైతులకు ఉచిత కరెంటు రుణమాఫీ లాంటి పథకాలతో ప్రజలందరి మన్ననలు పొందిన నాయకుడని ఆయన కొనియాడారు ఈ సందర్భంగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శులు లంక శ్రీనివాసరావు సీరపు అప్పల రెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ ముర్రం వీరభద్రం జిల్లా మీడియా అండ్ కమ్యూనికేషన్ చైర్మన్ కనుబుద్ధి దేవా సీనియర్ నాయకుడు బైరెడ్డి సీతారామ రావు దర్శి సాంబశివరావు తోట మల్ల సుధాకర్ మట్ట శివాజీ కుంజా శ్రీనివాసరావు కెల్లా శేఖర్ గడ్డం బాలాజీ సంగీతరావు కుర్సం మారయ్య సర్పంచ్ లు మట్ట వెంకటేశ్వర్లు కంగాల వెంకటేష్ తాము బాలరాజు సుబ్బారావు నాయకులు వర్శ చిన్నారావు చందు కట్టాం కృష్ణ లంకా సంపత్ తెల్లం భీమరాజు పలువురు వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా కేసుపాక రాజేష్ నియామకం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ బూర్గంపహాడ్ మండల అధ్యక్షులుగా బూర్గంపహాడ్ కు చెందిన కేసుపా క రాజేష్ ను నియమిస్తూ బుధవారం జిల్లా ఎ స్సీ సెల్ చైర్మన్ గద్దల రమేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా ఎన్నికైన కేసుపాక రాజేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడుగా నియమించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన నియమానికి సహకరించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు, డిసిసి అధ్యక్షురాలు దేవి ప్ర సన్నకు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ కావంపల్లి సత్యనారాయణ కు, భద్రాద్రి కొత్త గూ డెం జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గద్దల రమేష్ కు, కాంగ్రెస్ పార్టీ మండల జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ, ఎస్సీ సెల్ పురోభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## మొబైల్ యాప్ ద్వారా ప్రాథమిక పాఠశాలలో బేస్ లైన్ పరీక్షలు ప్రారంభం

**- బెక్కంటి శ్రీనివాసరావు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు**



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రాథమిక పాఠశాల స్థాయిలో నిర్వహిస్తున్న పునాది అక్షరాస్యత సంఖ్యాజ్ఞానం సామర్ధ్యాలపై బేస్ లైన్ పరీక్ష తొలిసారిగా మొబైల్ యాప్ ద్వారా బేస్ లైన్ పరీక్ష జిల్లా వ్యాప్తంగా జిల్లా విద్యాశాఖ అధికారి బుధవారం ప్రారంభం చేశారు ఈ నేపథ్యంలో దుమ్ముగూడెం మండలం లో నర్సాపురం కాంప్లెక్స్ పరిధిలోని 24 పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం లాంఛనంగా పరీక్షల నిర్వహణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు మేరకు ఈ పరీక్షలను రెండు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు బెక్కంటి తెలిపారు 202627 నాటికి దేశంలోని ప్రాథమిక స్థాయిలో విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థి మూడవ తరగతి పూర్తి చేసే వరకు ఎఫ్.ఎల్.ఎన్ లక్ష్యాలను సాధించి గుణాత్మక విద్యను సాధించాలని లక్ష్యంతో ఈ ప్రాజెక్టును ప్రారంభించారని ఆయన తెలిపారు దాంతో నాలుగు ఐదు తరగతుల్లో కొత్తగా పరిచయం చేస్తున్న సామాన్య శాస్త్రము సాంఘిక శాస్త్రములు కూడా తేలికగా విద్యార్థులు అర్థం చేసుకొని గుణాత్మకమైన విద్య దిశగా అడుగులు వేస్తారని హెచ్ ఎం తెలిపారు. భవిష్యత్తులో పై తరగతి విద్యార్థులు బడి మానకుండా ఈ ప్రాజెక్టు చాలా ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు ఇప్పుడు నిర్వహించే పరీక్షలు అక్షరాస్యతపై పిల్లలు అక్షరాలు గుర్తుపట్టటం శబ్దాలు పలకటం చిన్న చిన్న పదాలు వాక్యాలు చదవటం కథ చదివి ప్రశ్నలకు సమాధానం చెప్పటం సొంత వాక్యాల్లో నాలుగైదు వాక్యాలు రాయటం అదే విధంగా సంఖ్య జ్ఞానంపై 1 నుండి 999 వరకు సంఖ్యల అవగాహన కూడిక తీసివేత గుణకారం బాగాహారం బరువు పొడవు డబ్బులు లెక్కలు రోజువారి సమస్యలపై పూర్తి అవగాహన కల్పించటం ఈ ప్రాజెక్టు యొక్క లక్ష్యంగా ఉంటుందని తెలిపారు ప్రాథమిక స్థాయిలో విద్యార్థి మూడవ తరగతి పూర్తి చేసేవారికి సొంతంగా పేరా చదవడం అర్థం చేసుకోవడం మూడంకెల లెక్కలు సొంతంగా సాధించటానికి ఈ ప్రాజెక్టు చాలా ఉపయుక్తంగా ఉంటుందని బెక్కంటి తెలిపారు.

## పోడు భూముల సమస్యలపై చలో ఐటిడిఏను విజయవంతం చేయండి



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** పోడు భూముల సాగుదారులకు హక్కు పత్రాలు ఫారెస్ట్ అధికారులు వేదింపులు ఆపాలని తదితర డిమాండ్లతో జూలై 13 తేదీన చలో ఐటిడిఏ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రేపాకుల శ్రీనివాస్ పోడు రైతులకు పిలుపునిచ్చారుబుధవారం దుమ్ముగూడెం మండలంలోని గడ్డోరిగట్టు పెద్ద బండిరేవు ముల్కనపల్లి గ్రామాలలో ఆయన పర్యటించి పోడు రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని పోడుసాగుదారులపై ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోడు సాగుదారులందరికీ పెండింగ్ లో ఉన్న పట్టాలు ఇస్తామని త్రీ ఫేస్ విద్యుత్ సాగునీటి బోర్లు వేస్తామని ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆయన విమర్శించారు వలస ఆదివాసుల ఓట్లకోసం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇచ్చిన హామీలను మరిచి నేడు ఫారెస్ట్ అధికారులను వలస ఆదివాసి గ్రామాల్లోకి పంపి వేదింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, మండల నాయకులు సరియం కోటేశ్వరరావు లు మాట్లాడుతూ పోడు భూములలో త్రీ ఫేస్ విద్యుత్ సాగునీటి బోర్లు మంజూరు చేయాలని హక్కు పత్రాలు ఇవ్వాలని జూలై 13 న జరిగే ఐటీడీఏ కార్యాలయం ముందు ధర్నా లో పెద్ద ఎత్తున తరలి రావాలని విజ్ఞప్తి చేశారు పోడుసాగుదారులసమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మర్మం చంద్రయ్య మండల నాయకులు సరియం కోటేశ్వరరావు మండల కమిటీ సభ్యులు సోయం వీర్రాజు పాయం హరి సోయం కనకారావు పాయం పద్మ కుంజ జోగారావు మడకం ఇరుమయ్య భీమయ్య సన్ని గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన పూజారిపై దాడి చేసిన కానిస్టేబుల్‌ను వెంటనే సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలి

**- ఎస్పీని కలిసి ఫిర్యాదు చేసిన బంజారా జేఏసీ నాయకులు**

**- పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం**



**లక్ష్మీదేవిపల్లి, జూలై 8 ప్రభాతవార్త:**

గిరిజన పూజారిపై దాడి చేసిన పోలీసు శాఖకు చెందిన కానిస్టేబుల్‌పై వెంటనే కఠిన చర్యలు తీసుకుని సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలని బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జేఏసీ చైర్మన్ బానోత్ వీరు నాయక్ మాట్లాడుతూ... పాల్వంచ నవభారత్ తాటిపల్లి విల్లాస్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న గిరిజన పూజారి భూక్య మంగీలాల్పై ఈ నెల 4న అదే విల్లాస్‌లో నివసిస్తున్న పోలీసు శాఖకు చెందిన సంతోష్ విచక్షణరహితంగా దాడి చేశాడని ఆరోపించారు. గిరిజనుడని కూడా చూడకుండా కులం పేరుతో దూషిస్తూ దాడి చేయడం అత్యంత దారుణమని మండిపడ్డారు. బాధితుడు కేకలు వేయడంతో స్థానికులు వచ్చి కాపాడారని, ఘటన మొత్తం సీసీటీవీలో నమోదైనా ఇప్పటివరకు కేసు నమోదు చేయకపోవడం పోలీసుల నిరక్ష్యాన్లికి నిదర్శనమని విమర్శించారు. నిందితుడు పోలీసు శాఖకు చెందిన వ్యక్తి కావడంతోనే పోలీసులు కేసు నమోదు చేయడంలో జాప్యం చేస్తున్నారని ఆరోపించిన జేఏసీ నాయకులు, చట్టం అందరికీ సమానమైతే నిందితుడిని వెంటనే సస్పెండ్ చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాలని డిమాండ్ చేశారు. పోలీసు శాఖపై ప్రజలకు నమ్మకం కలిగించేలా ఎస్పీ తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో మాలోత్ శివ నాయక్, బానోత్ రమేష్ నాయక్, భూక్య శ్రీను నాయక్, మాడల్ ఫుల్ సింగ్, రాకేష్ నాయక్, వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజె ( ఐజెయు) జిల్లా కమిటీ సభ్యునిగా మోదుగు ప్రభాకర్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 8:**



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజెయు) జిల్లా కమిటీ సభ్యునిగా జూలూరుపాడుకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ మోదుగు ప్రభాకర్ రావు ఎన్నికయ్యారు.బుధవారం భద్రాచలంలోని అక్షయ గార్డెన్స్ లో టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి టియుడబ్ల్యూజె సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు రమణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కమిటీలు, డివిజన్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం రాష్ట్ర నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా జె వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శిగా జునుమాల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు మోదుగు ప్రభాకర్ రావు తోపాటు జిల్లా కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. కొత్తగూడెం డివిజన్ కమిటీ ఉపాధ్యక్షులుగా జూలూరుపాడుకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ కొలిపాక చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులుగా బండి సత్యనారాయణ, రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యవర్గ సభ్యునిగా తంబర్ల పుల్లారావులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా ఎన్నికైన సంఘం జిల్లా, డివిజన్ కమిటీలు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంనారాయణ కోరారు. జిల్లా కమిటీలో స్థానం కల్పించిన రాష్ట్ర నాయకులు రాంనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణారెడ్డి, జిల్లా అధ్యక్షులు జెవి రత్నం కు మోదుగు ప్రభాకర్ రావు ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా మోతుకూరి శ్రీకాంత్

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట దేవి ప్రసన్న ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్, జిల్లా కమిటీ మరియు నియోజకవర్గ మండల కమిటీలను జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ గద్దల రమేష్ బుధవారం ప్రకటించారు దుమ్ముగూడెం మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మోతుకూరి శ్రీకాంత్ కు ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా నియమించారు ఈ సందర్భంగామోత్కూరి శ్రీకాంత్ మాట్లాడుతూ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా అవకాశం కల్పించిన రాష్ట్ర జిల్లా నాయకత్వానికి భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దుమ్ముగూడెం మండల మాజీ జెడ్పిటిసి అన్నె సత్యాలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ కు ధన్యవాదాలు తెలిపారు నాపై నమ్మకంతో జిల్లా నాయకత్వం అప్పగించిన బాధ్యతలు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## పేకాట స్థావరంపై లక్ష్మీదేవిపల్లి పోలీసుల దాడి

**లక్ష్మీదేవిపల్లి, జూలై 8 ప్రభాతవార్త:**

మండలంలోని మైలారం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారిపై లక్ష్మీదేవిపల్లి పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రెండు మొబైల్ ఫోన్లు, రూ.1,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకుండా సహకరించాలని, పేకాట వంటి అక్రమాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.

## పాల్వంచ టౌన్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా గోలి సదాశివ నియామకం

**పాల్వంచ టౌన్,జూలై 8,ప్రభాతవార్త :**



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ గద్దల రమేష్ జిల్లా, మండల కమిటీల అధ్యక్షులను నియమించారు. ఇందులో భాగంగా పాల్వంచ టౌన్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా గోలి సదాశివను నియమించినట్లు గద్దల రమేష్ తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గోలి సదాశివ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని అన్నారు. పార్టీ సిద్ధాంతాలు, విధి విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని, జిల్లా, రాష్ట్ర నాయకత్వం మార్గదర్శకత్వంలో పార్టీ బలోపేతానికి తన వంతు బాధ్యత నిర్వర్తిస్తానని గోలి సదాశివ అన్నారు.తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని అప్పగించిన రాష్ట్ర నాయకత్వం, జిల్లా నాయకులు, పార్టీ కార్యకర్తలకు ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామపంచాయతీ నూతన భవనాన్ని సందర్శించిన పిఆర్ డిఈ, ఎంపిడిఓ

**అశ్వాపురం,ప్రభాతవార్త, జులై 08:** చింతిర్యాల కాలనీ గ్రామపంచాయతీ నూతన భవనాన్ని అశ్వాపురం ఎంపీడీవో ముత్యాలరావు,బూర్గంపాడు సబ్ డివిజన్ డిఈ పరిశీలించి త్వరలో ప్రారంభోత్సవం చేసి పాలకవర్గానికి అందిస్తామని తెలియజేశారు. మెయిన్ బీటీ రోడ్డు కు రెండు కోట్ల 42 లక్షల నిధులు మంజూరయ్యాయని,టెండర్లకు పిలిచిన కాంట్రాక్టర్లు ఎవరు ముందుకు రాకపోవడంతో నిర్మాణం జరగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,గ్రామపంచాయతీ నిధులతో గుంటల దగ్గర తాత్కాలికంగా నైనా వెట్ మిక్స్ తో మరమ్మతులు చేయాలని సర్పంచ్ కోర్సా అలివేలు ఉప సర్పంచ్ వెన్న అశోక్ కుమార్ తెలియచేయగా,ధ్వంసమైన రోడ్డును డిఈ,ఎంపిడిఓ పరిశీలించి సంద్రల బోడు,చింతిర్యాల. సర్పంచులతో మాట్లాడి వారి సహకారం కూడా తీసుకొని ఈ మూడు పంచాయతీల నిధుల నుండి తప్పనిసరిగా మరమ్మతులు చేపిస్తామని తీర్మానం కాపీలు తీసుకొని అంచనా వేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి జ్యోతి,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

- ఎటువంటి ఇబ్బందులు లేకుండా సభ ఏర్పాట్లు
- రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యేలా విస్తృత ప్రచారం
- విలేకరుల సమావేశంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు



మధిర జూలై 9 ప్రభాతవార్త:

ఈనెల 10న చింతకాయని మండలం జగన్నాధపురం వద్ద నిర్వహించే తలపెట్టిన రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని నాయకులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయం కేశవ్ భవన్ లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తలు ప్రజాప్రతినిధులు నాయకుల సమావేశంలో మండల పట్టణకాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్ తలుపుల వెంకటేశ్వర్లు మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూరంశెట్టి కిషోర్ కర్నాటి రామారావు చిట్టిబాబు తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నది అన్నారు. రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతుల పక్షపాతిగా నిలిచిందని అన్నారు. అనివార్య కారణాల వలన గత నెల 30న నిర్వహించాల్సిన రైతు ఆశీర్వాద సభ వాయిదా పడిన నేపథ్యంలో ఈనెల 10న నిర్వహిస్తున్న రైతు భరోసా నిధుల ముగింపు ఆశీర్వాద సభ విజయవంతం చేసేందుకు గ్రామ గ్రామాన పార్టీ శ్రేణులు అన్ని వర్గాల ప్రజలను రైతులను సమయత్తం చేయాలని కోరారు. ప్రత్యేకించి రైతుల కోసం రైతు సంక్షేమ కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు పాలుపంచుకునేలా చూడాలని వారు కోరారు. సభకు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలకు సంబంధించి ఆర్టీసీ బస్సులతో పాటు ఇతర ప్రైవేటు వాహనాలను అందుబాటులో ఉంచడం జరిగిందని ఎటువంటి ఇబ్బందులు లేకుండా సభా ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని నాయకులు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో తొలిసారి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇతర మంత్రివర్గ ప్రముఖులు హాజరుకానున్న ఈ సభను పండుగల నిర్వహించుకునేందుకు విజయవంతం చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొనాధనీకుమార్ నాయకులు మువ్వ వెంకయ్య బాబు దుంప వెంకటేశ్వర్ రెడ్డి కరివేద సుధాకర్ తూమాటి నవీన్ రెడ్డి తన్నీరు రామకృష్ణ ఇది అనిల్ కుమార్ కౌన్సిలర్లు రమణా నాయక్ ధారా నాగర్జున బెజ్జం రాజు రంగా రూప శ్రీనివాసరావు సర్పంచులు బట్ట అంజన్ బాబు ఆయేషాకమాల్ తో పాటు పలువురు పాల్గొన్నారు.




# ఎఫ్ఎంజీఈలో విజయఢంకా మోగించిన కలవల సుప్రజ

- మండలానికి జాతీయ స్థాయిలో గుర్తింపు..
- యువతకు ఆదర్శంగా నిలిచిన ప్రతిభ

బోనకల్, ప్రభాతవార్త:



పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధన ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని బోనకల్ మండలానికి చెందిన కలవల సుప్రజ మరోసారి నిరూపించారు. విదేశాల్లో వైద్య విద్య పూర్తి చేసిన విద్యార్థులు భారతదేశంలో వైద్య వృత్తిని చేపట్టేందుకు తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాల్సిన ఎఫ్.ఎంజీఈ (ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ ఎగ్జామినేషన్ ) పరీక్షలో విజయం సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచారు. దేశవ్యాప్తంగా నిర్వహించే ఈ జాతీయ స్థాయి పరీక్ష అత్యంత పోటీతో కూడుకున్నదిగా భావిస్తారు. విదేశాల్లో వైద్య విద్య పూర్తిచేసిన అభ్యర్థుల వైద్య పరిజ్ఞానం, క్లినికల్ నైపుణ్యం, వృత్తిపరమైన సామర్థ్యాన్ని అంచనా వేసే ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం అంత సులభం కాదు. అలాంటి పరీక్షలో కలవల సుప్రజ ప్రతిభ కనబరచడం ఆమె కృషి, అంకితభావానికి నిదర్శనంగా నిలిచింది. సుప్రజ సాధించిన విజయం వ్యక్తిగత విజయమే కాకుండా బోనకల్ మండలంలోని విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా మారింది. గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివితే జాతీయ స్థాయిలో గుర్తింపు పొందవచ్చని ఆమె నిరూపించారని విద్యావేత్తలు పేర్కొన్నారు. లక్ష్యంపై స్పష్టత, సమయపాలన, క్రమశిక్షణ, నిరంతర సాధన విజయానికి మూల సూత్రాలని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కలవల సుప్రజ మాట్లాడుతూ, తన విజయానికి తల్లిదండ్రుల(కలవల లక్ష్మీనారాయణ కస్తూరి )ల అపారమైన ప్రోత్సాహం, గురువుల మార్గదర్శకత్వం, కుటుంబ సభ్యుల సహకారం ప్రధాన కారణమని తెలిపారు. ప్రతి విద్యార్థి అపజయాలను చూసి నిరుత్సాహపడకుండా వాటిని విజయానికి పునాదులుగా మార్చుకోవాలని సూచించారు. చదువుపై అంకితభావంతో ముందుకు సాగితే ప్రతి కల సాకారమవుతుందని అన్నారు. భవిష్యత్తులో నైపుణ్యం కలిగిన వైద్యురాలిగా ఎదిగి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తన లక్ష్యమని సుప్రజ పేర్కొన్నారు. ఆమె విజయంపై కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. బోనకల్ మండలానికి చెందిన మరెందరో విద్యార్థులు సుప్రజను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని ఆకాంక్షించారు.

# రైతు సదస్సు, ఆశీర్వాద సభకుకు భారీగా తరలిరండి



**బోనకల్, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని చింతకాని మండలంలో ఈ నెల 9వ తేదీన నిర్వహించనున్న రైతు సదస్సు, రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్నాటి రాంకోటేశ్వరరావు, జిల్లా సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలు, రైతు అభివృద్ధి కార్యక్రమాలు, వ్యవసాయ శాఖ ఆధునిక సాంకేతికతలు, సాగులో నూతన విధానాలు, వ్యవసాయ యంత్రాల ప్రదర్శన, రైతులకు అందిస్తున్న ప్రభుత్వ సేవలు తదితర అంశాలను సదస్సులో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. రైతుల సమస్యలకు పరిష్కార మార్గాలను వివరించడంతో పాటు, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను రైతులకు ప్రత్యక్షంగా వివరించే వేదికగా ఈ సదస్సు నిలుస్తుందని పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని, అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మండల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, బద్రి నాయక్, నాయకులు ఎర్రంశెట్టి సుబ్బారావు గూడా నర్సయ్య శాస్త్రి, కందుల పాపారావు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

- కాంగ్రెస్ శ్రేణులతో పాటు వివిధ వర్గాల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు



మధిర జూలై 8 ప్రభాతవార్త:

ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ వర్గాల ఆధ్వర్యంలో బుధవారం మహిళలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వైయస్సార్ జంక్షన్ వద్ద ఉన్న వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రజా నాయకుడిగా ప్రజల కోసం చేసిన సంక్షేమ పథకాలను గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను వర్తింప చేయడంతో పాటు ఆరోగ్యశ్రీ ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా మెరుగైన విద్య ఆరోగ్య సంక్షేమాన్ని అందించిన ఘనత ఆయనదే అన్నారు. రైతన్నానికి ఉచిత విద్యుత్ తో పాటు రైతు రుణమాఫీని రైతులకు సబ్సిడీ యాంత్రీకరణ యంత్రాలను అందజేసిన ఘనత ఆయనదే అన్నారు. అలాగే మహిళల ఆర్థిక స్వావలంబన కోసం వడ్డీ లేని రుణాలను అందించి గ్రామీణ ప్రాంతాల్లో మహిళా చైతన్యానికి నాంది పలికిన గొప్ప నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని ఈ సందర్భంగా కొనియాడారు. పేద వర్గాలసంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక చారిత్రాత్మక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచి, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన మహానేత డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలు కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన చూపిన సేవా మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ, ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ తలుపుల వెంకటేశ్వర్లు మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత రామనాథం వైస్ చైర్మన్ కోనాధని కుమార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కర్నాటి రామారావు పులిబండ్ల చిట్టిబాబు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూరంశెట్టి కిషోర్ నియోజకవర్గం కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, దుంప వెంకటేశ్వర్ రెడ్డి పత్తిపరపు సంగయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్సార్ జయంతి వేడుకలు



**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 8:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పాపకొల్లు క్రాస్ రోడ్డు వద్ద వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు మాలోతు మంగీలాల్ నాయక్, దుద్దుకూరు మధుసూదన్ రావు, రామకృష్ణ(ఆర్కే) నాయుడు, మోదుగు రామకృష్ణ, వేల్పుల నరసింహారావు, లచ్చు నాయక్, పోతురాజు నాగరాజు, మాదుగుల నాగరాజు, రామిశెట్టి నాగేశ్వరరావు, యల్లంకి పుల్లయ్య, డాక్టర్ ఉసికల నరసింహారావు, నర్వనేని పుల్లారావు, మెంతుల కృష్ణ, అనిల్, నారపోగు నరసింహారావు, మంద సురేష్, మంద దేవేందర్, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మారేళ్ళపాడు లిఫ్ట్ పనులను త్వరగా పూర్తి చేయాలి

- మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి



అశ్వాపురం, ప్రభాతవార్త, జూలై 08:

అశ్వాపురం మండలంలోని బిజీ కొత్తూరు పంప్ హౌస్ సమీపంలో మారెళ్ళ పాడు లిఫ్ట్ నిర్మాణ పనులను మాజీ ఎంపీపీ కొల్లుమల్లారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారెళ్ళపాడు లిఫ్టు పనులను ప్రభుత్వం త్వరగా పూర్తిచేసి ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని, ఈ సంవత్సరం వర్షపాతం సరిగా లేక పరిస్థితులు అనుకూలించక రైతన్నలు ఆకాశం వంక చూస్తూ దిగాలుపడుతున్నారని, మండలంలో ఇంత పెద్ద సీతారామ ప్రాజెక్ట్ నిర్మించినా, ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారని, యుద్ధ ప్రాతిపదికన మారేళ్లపాడు ప్రాజెక్టు పనులు పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్కు వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 20 ఏళ్ల తర్వాత సీత్లా పండుగకు పునర్జీవం...

**- ప్రశాంతినగర్‌లో వైభవంగా వెలుగొందిన బంజారా సంస్కృతి**

**- మొక్కులు చెల్లించుకున్న బంజారాలు**



**లక్ష్మీదేవిపల్లి, జూలై 8 ప్రభాతవార్త:**

రెండు దశాబ్దాలుగా నిలిచిపోయిన బంజారాల సంప్రదాయ సీత్లా పండుగ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం ప్రశాంతినగర్‌లో మళ్లీ వైభవంగా నిర్వహించారు. బంజారా సంఘాల జేఏసీ చైర్మన్ బానోత్ వీరు నాయక్ చొరవతో, గ్రామ పంచాయతీ సర్పంచ్ అజ్మీరా లైలాబాయి సహకారంతో ఈ వేడుకలకు పునర్జీవం లభించింది. సీత్లా పండుగ సందర్భంగా బంజారాల ఆరాధ్య దైవాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించారు. గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో బంజారాలు హాజరై మొక్కులు చెల్లించుకుని భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా బానోత్ వీరు నాయక్ మాట్లాడుతూ, అనివార్య కారణాలతో 20 ఏళ్ల క్రితం నిలిచిపోయిన ఈ సంప్రదాయ వేడుకలను తిరిగి ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. బంజారాల సంస్కృతి, ఆచారాలను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో జేఏసీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఇకపై ప్రతి ఏడాది సీత్లా పండుగను నిరంతరాయంగా నిర్వహించాలని బంజారా సమాజానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కోకన్వీనర్ చందర్ నాయక్, డాక్టర్ వెంకన్న నాయక్, ఉపాధ్యాయులు కిషన్ నాయక్, భూక్యా బాబులాల్ నాయక్, జయరాం నాయక్, విష్ణుప్రసాద్, నరేష్ నాయక్, శైలజ బాయి, పద్మబాయి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి బీఎంఎస్ ఘన విజయం...

**- తాడిచర్ల-II బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించిన కేంద్రం...**

**- ప్రభుత్వానికి కృతజ్ఞతగా బీఎంఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం**




**కొత్తగూడెం, జూలై 8 ప్రభాతవార్త:**

తాడిచర్ల-II బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించిన కేంద్ర ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్–బీఎంఎస్) ఆధ్వర్యంలో బుధవారం సింగరేణి హెడ్ ఆఫీస్ ప్రధాన ద్వారం వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. సంఘం కార్పొరేట్ ఉపాధ్యక్షులు రామ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని సింగరేణి అధికారుల సంఘం కార్పొరేట్ ఏరియా అధ్యక్షులు, జనరల్ మేనేజర్ (ఎడ్యుకేషన్) వెంకటాచారి ప్రారంభించారు. ఏబీకేఎంఎస్ బీఎంఎస్ కార్యదర్శి పి మాధవ నాయక్, సింగరేణి బీఎంఎస్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు, బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఇతర బీజేపీ నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తూ ఆనందోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవ నాయక్, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... బీఎంఎస్ గత రెండేళ్లుగా తాడిచర్ల-II బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి కి పలుమార్లు వినతిపత్రాలు సమర్పించిందని, ఇటీవల కూడా యూనియన్ ప్రతినిధులు నేరుగా కలిసి ఈ బొగ్గు గని సింగరేణికి ఎంత అవసరమో సమగ్రంగా వివరించారని తెలిపారు. ఆ విజ్ఞప్తులను సానుకూలంగా పరిశీలించి, గౌరవనీయ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆమోదంతో కేంద్ర ప్రభుత్వం తాడిచర్ల-II బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం బీఎంఎస్ పోరాటానికి లభించిన గొప్ప విజయమని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాన మంత్రికి, కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి గారికి సింగరేణి కార్మికుల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... జియోలాజికల్ ఎక్స్‌ప్లోరేషన్ నివేదిక ప్రకారం తాడిచర్ల-II బొగ్గు బ్లాక్‌లో సుమారు 277 మిలియన్ టన్నుల నాణ్యమైన జి8 గ్రేడ్ బొగ్గు నిల్వలు ఉండగా, సుమారు 182 మిలియన్ టన్నుల వరకు తవ్వకాలకు అవకాశం ఉందని, ఈ గని సింగరేణి భవిష్యత్తుకు, కార్మికుల ఉద్యోగ భద్రతకు, సంస్థ అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలవబోతోందని అన్నారు. అదేవిధంగా మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి హయాంలో ఆర్థిక సంక్షోభంలో ఉన్న సింగరేణిని ఆదుకునేందుకు తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలను గుర్తు చేస్తూ, ప్రస్తుతం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రత్యేక చొరవతో సింగరేణి విస్తరణ, కొత్త బొగ్గు గనుల అభివృద్ధి, వివిధ ప్రాజెక్టులకు అవసరమైన అనుమతులు లభిస్తున్నాయని, ఇది సంస్థ భవిష్యత్తుకు ఎంతో శుభపరిణామమని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా సింగరేణి అభివృద్ధి, కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం నిరంతరం పోరాడుతూ ఫలితాలు సాధిస్తున్న కార్మిక సంఘం బీఎంఎస్ మాత్రమేనని, భవిష్యత్తులో మరిన్ని కొత్త బొగ్గు గనులు, ఉపాధి అవకాశాలు, సంస్థ విస్తరణ కోసం కార్మికులందరూ బీఎంఎస్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీవీ కృష్ణారెడ్డి, టి.ఎస్. పవన్ కుమార్, మొగిలి పాక రవి, ఉదయ్ భాస్కర్, నరేష్ హరీష్, జగన్మోహన్, సంగం చందర్, మారేపల్లి శ్రీనివాస్, బాలకృష్ణ, ఠాగూర్ నిర్మల, ఇనుపనూరి నాగేశ్వరరావు, రాకేష్ బీజేపీ వివిధ జిల్లా నాయకులు, బీఎంఎస్ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విజిలెన్స్ కార్యకలాపాలపై పరస్పర అవగాహన కార్యక్రమం

**- పాల్గొన్న సింగరేణి సంస్థ, కోల్ ఇండియా అధికారులు**





**కొత్తగూడెం, జూలై 8 ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ విజిలెన్స్ విభాగం, కోల్ ఇండియా లో విజిలెన్స్ డిపార్ట్మెంట్ ల పనితీరుపై అవగాహన కల్పించటానికి సింగరేణి సంస్థ, కోల్ ఇండియా లిమిటెడ్ సంయుక్తముగా సింగరేణి సంస్థ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్ అధ్యక్షతన బుధవారం నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సింగరేణి విజిలెన్స్ సిబ్బంది తో కోల్ ఇండియా చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బ్రజేష్ కుమార్ త్రిపాటి పరస్పర అవగాహనా కార్యక్రమం నిర్వహించబడినది. ఈ సందర్భంగా ముందుగా సింగరేణి సంస్థ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ ఆవిర్భావం, ఏరియాల వారీగా ఉన్న ఉపరితల, భూగర్భ గనుల గురించి, ఈ ఏడాది సాధించిన రికార్డు ఉత్పత్తి, రవాణా, టర్నోవర్, సంస్థ వృద్ధి రేటును, బొగ్గు ఉత్పత్తితో పాటు వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా థర్మల్, సోలార్ రంగాల్లోకి విజయవంతంగా అడుగుపెట్టిందని వివరించారు. అనంతరం సింగరేణి సంస్థలో వివిధ అంశాలపై విజిలెన్స్ విభాగం నిర్వహించే విధి విధానాల గురించి వివరించారు. తదుపరి కోల్ ఇండియా లిమిటెడ్ లో అవలంబించే విధి విధానాలపై కోల్ ఇండియా చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బ్రజేష్ కుమార్ త్రిపాటి చే సంస్థలో పనిచేసే విజిలెన్స్ అధికారులకు, ఉద్యోగులకు వివరించి పరస్పర అవగాహనా కల్పించారు. సింగరేణి సంస్థలో విజిలెన్స్ విభాగం నిర్వహించే కొన్ని ప్రాముఖ్యమైన విషయాలను ప్రశంసిస్తూ అట్టి విషయాలను కోల్ ఇండియా లో అమలుపరిచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతే కాకుండా కోల్ ఇండియా అనుబంధ సంస్థలలో విజిలెన్స్ విభాగాలు చేపట్టిన ముఖ్యమైన కార్యకలాపాలను ను సింగరేణి సంస్థ లో అమలుపచటం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమములో సింగరేణి సంస్థ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్, కోల్ ఇండియా చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బ్రజేష్ కుమార్ త్రిపాటి, కోల్ ఇండియా జిఎం(విజిలెన్స్) ఎన్.ఆర్.శ్రీవాస్తవ, జిఎం టిఎస్ టు సివిఓ సిఐఎల్ అవినాష్ మదన్వాడ్, సింగరేణి విజిలెన్స్ హెచ్ఓడి (విజిలెన్స్) ఎస్.వి.మురళీధర్ రాజు, సింగరేణి విజిలెన్స్ అధికారులు, విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# నేటి నుంచి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ...

**- గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై నియోజకవర్గాల వారీగా శిక్ష**

**- జూలై 9, 10 తేదీల్లో మూడు కేంద్రాల్లో నిర్వహణ : డీఆర్‌డీఓ విద్యాచందన**

**కొత్తగూడెం, జులై 8 ప్రభాతవార్త:**



గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (జీపీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక) రూపకల్పన, అమలుపై జిల్లాలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నియోజకవర్గాల వారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 9, 2026న ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు కొత్తగూడెం క్లబ్లో కొత్తగూడెం, ఇల్లందు, వైరా నియోజకవర్గాలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు భద్రాచలంలోని వీరభద్ర ఫంక్షన్ హాల్లో భద్రాచలం, పినపాక నియోజకవర్గాలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు. జూలై 10, 2026న ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పట్వారిగూడెంలోని చలికాని ఆదమ్మ ఫంక్షన్ హాల్లో అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక తయారీ, గ్రామ అవసరాల గుర్తింపు, ప్రాధాన్యతల నిర్ణయం, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన, ప్రభుత్వ మార్గదర్శకాల అమలుపై ఈ శిక్షణలో అవగాహన కల్పించనున్నట్లు డీఆర్‌డీఓ విద్యాచందన తెలిపారు. సంబంధిత నియోజకవర్గాలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు నిర్ణీత తేదీ, సమయానికి ఆయా శిక్షణా కేంద్రాలకు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# హదారికి కొత్త రూపు తీసుకొచ్చిన సర్పంచ్ పూర్ణ

**లక్ష్మీదేవిపల్లి, జూలై 8 ప్రభాతవార్త:**



మండలంలోని రేగళ్ల పెద్ద తండా నుండి మునియా తండా వెళ్లే ప్రధాన ఆర్ అండ్ బి రహదారి ఇరువైపులా ముళ్లకంపలు, పిచ్చి మొక్కలు విస్తరించి సుమారు మూడు కిలోమీటర్ల మేర రహదారి ఇరుకుగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న విషయం తెలిసిందే. ఈ సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ లావుడ్య పూర్ణ స్వయంగా చొరవ తీసుకుని ఉదయం నుంచి సాయంత్రం వరకు దాదాపు 12 గంటల పాటు అక్కడే ఉండి జేసీబీ, డోజర్ల సహాయంతో రహదారి ఇరువైపులా ఉన్న ముళ్లకంపలు, పొదలు, పిచ్చి మొక్కలను పూర్తిగా తొలగింపజేశారు. దీంతో రహదారి విశాలంగా మారి డబుల్ రోడ్డును తలపించేలా రూపుదిద్దుకుంది. ఎన్నడూ లేని విధంగా ప్రధాన రహదారిని పూర్తిగా శుభ్రం చేయించడంతో వాహనదారులు, పాదచారులు, గ్రామ ప్రజలు ఇకపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణించగలరని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్ లావుడ్య పూర్ణ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆయన సేవలను కొనియాడారు.

# ప్రియదర్శినిలో ముగిసిన అడ్వాన్స్డ్ గ్రాడ్యుయేట్ లెర్నింగ్

**ఖమ్మం విద్యా విభాగం జులై 8, ప్రభాతవార్త:**

ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో ఐబీఎం స్కిల్స్ బిల్డ్ టాస్క్ సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన అడ్వాన్స్డ్ గ్రాడ్యుయేట్ లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్ శిక్షణా కార్యక్రమం బుధవారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ, నేటి పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థినుల్లో సాంకేతిక, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే విద్యార్థినులు నిరంతరం కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. గోపాల్ మాట్లాడుతూ, పరిశ్రమలు-విద్యాసంస్థల భాగస్వామ్యంతో నిర్వహించే ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఉపాధి అవకాశాలను మరింత విస్తృతం చేస్తాయని, ఈ శిక్షణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ నైపుణ్యాలు, డిజైన్ థింకింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, సమస్యల పరిష్కార సామర్థ్యం, ఉపాధి అవకాశాలకు అవసరమైన కీలక నైపుణ్యాలపై నిపుణులు సమగ్ర




అవగాహన కల్పించారని, ఈ శిక్షణ ద్వారా పొందిన విజ్ఞానాన్ని విద్యా, వృత్తి జీవితాల్లో సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ , ఐబీఎం స్కిల్స్ బిల్డ్, టాస్క్ ప్రతినిధులు, , వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ మన్మోహన్ తివారితో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.




# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**- రెండు, మూడు రోజుల పాటు జ్వరం, జలుబు ఉంటే తప్పనిసరిగా పీహెచ్‌సీని సందర్శించాలి**

**- ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా పరిశుభ్రత పాటించాలి**

**- ప్రజల భాగస్వామ్యంతోనే సీజనల్ వ్యాధుల నివారణ సాధ్యం**



**ఖమ్మం వైద్య విభాగం, జూలై 8 (ప్రభాతవార్త):**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. జ్వరం, జలుబు, దగ్గు లేదా ఇతర అనారోగ్య లక్షణాలు రెండు నుంచి మూడు రోజుల పాటు కొనసాగితే వాటిని ఏమాత్రం నిరక్ష ్యం చేయకుండా తప్పనిసరిగా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)ను సందర్శించి వైద్య పరీక్షలు చేయించు కోవాలని కలెక్టర్ తెలిపారు. స్వీయ చికిత్సకు పాల్పడకుండా వైద్యుల సూచనల మేరకు చికిత్స తీసుకోవడం ద్వారా వ్యాధులు తీవ్రం కాకుండా నివారించవచ్చని అన్నారు. సీజనల్ వ్యాధుల నివారణలో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండే పరిస్థితులను పూర్తిగా నివారించాలని, నిల్వ నీటిలోనే దోమలు వృద్ధి చెంది డెంగీ, మలేరియా, చికన్‌గున్యా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఇళ్లలో ఉపయోగించకుండా ఉన్న పాత టైర్లు, పాత ఎయిర్ కూలర్లు, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, డబ్బాలు, బకెట్లు, ఇతర పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా తరచూ పరిశీలించి శుభ్రం చేయాలని సూచించారు. ఇంటి నీటి ట్యాంకులను కూడా క్రమం తప్పకుండా శుభ్రం చేయడంతో పాటు మూతలు వేసి ఉంచాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు, స్థానిక సంస్థలు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. జ్వరం, జలుబు, ఒళ్లనొప్పులు, తలనొప్పి లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి లేదా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్య సేవలు పొందాలని, ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించడం ద్వారా తమ కుటుంబాన్ని, సమాజాన్ని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా కాపాడవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా శెట్టి పుట్టినరోజు వేడుకలు

**ఖమ్మం అర్బన్, జూలై 8(ప్రభాతవార్త):**

మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు పుట్టినరోజు వేడుకలు మాజీ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ ఆధ్వర్యంలో అన్ని పార్టీల నేతలు, మున్నూరు కాపు పెద్దలు, బంధు మిత్రులు, పాత్రికేయులు మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డి సి సి అధ్యక్షులు నూతి సత్యనారాయణ, దీపక్ చౌదరి, టి దయాకర్ రెడ్డి, శీలంశెట్టి వీరభద్రం, కనకం జనార్ధన్, మదూరీ పూర్ణ చందర్ రావు, పగడాల మంజుల, కనిశెట్టి నర్సయ్య, సముద్రాల శ్రీనివాసరావు, బచ్చు విజయ్, తాళ్లూరి హనుమంతరావు, ముత్యం ఉప్పలరావు, బైరిశెట్టి శ్రీనివాస్, సి హెచ్ విప్లవ కుమార్, తోట రమేశ్, మాటేటి కిరణ్, దుగ్గిదేవరవువెంకట్ లాల్, కమతం రామక్రిష్ణ, పారా ఉదయ్, ఇమ్మడిశెట్టి సంపత్, పగడాల కిషోర్, తీగల విజయ్, వెంకట్ నాయుడు, పాలడుగు



నాగేశ్వరావు, దేవిశెట్టి వెంకటేశ్వర్లు, నాంపల్లి శంకరయ్య, ఏటుకూరి కోటేశ్వరరావు మరియు సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొని అభినందలు తెలియచేశారు.

# పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫారాలు స్వీకరణ వంద శాతం జరగాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్**

**- బిఎల్‌వోలు, బిఎల్‌ఏలు సమన్వయంతో పని చేయాలి**

**- రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**ప్రభాతవార్త కలెక్టరేట్ జులై 8:**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ పూర్తయినట్లు, పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలు ఓటర్ల చే పూరించి తిరిగి బి ఎల్ ఓ కి ఇవ్వడం 100 జరగాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లో కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలు వివరాలు ఓటర్లచే పూర్తి చేసిన మీదట తిరిగి బిఎల్ఓ కు అప్పగించటం కీలకమని అన్నారు. ఓటరు వివరాలతో పూర్తిచేసిన పారాలు బిఎల్ఓ తీసుకున్న మీదట అంటే ఫారాలు డిజిటలైజేషన్ చేస్తారని, ఇట్టి వారి పేర్లు మాత్రమే వస్తాయని అన్నారు. ఎన్యుమరేషన్ ఫారాల్లో వివరాలు పూర్తిచేసి అందించిన ఓటరు పేర్లు డ్రాఫ్ట్ రోల్ లో ఉండే విధంగా ప్రతి ఒక్క ఓటరు తమ ఎమ్యునరేషన్ ఫారాలు పూర్తిచేసి అందించాలని, ఈ ప్రక్రియలో ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీల ప్రతినిధులు భావస్వామ్యం కావాలని అన్నారు. ప్రతి ఓటర్ కు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేసి వాటిని పూరించిన పెదప తిరిగి స్వీకరించి ఆన్లైన్లో నమోదు చేసే ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. ఈ దశలో బూతు లెవెల్ ఏజెంట్లు ఓటర్ ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తి చేసి బూతు స్థాయి అధికారులకు అందజేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఎన్నిమరేషన్ ఫారాల పంపిణీ 99.07 శాతం పూర్తయినట్లు కేవలం 374 మంది ఓటర్లకు సంబంధించి అందుబాటులో లేకపోవడం, వివరాలు రేస్ కాకపోవటంతో పంపిణీ కాలేదని కలెక్టర్ తెలియజేశారు. ఇప్పటివరకు 31.57 ఎన్యుమరేషన్ ఫారాలు ఓటరు చే వివరాలు పూరించిన మీదట తిరిగి తీసుకున్నట్లు, డిజిటల్ ప్రక్రియ చేపడుతున్నట్టు జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లు (బిఎల్ఎ) క్రియాశీలకంగా ఉండి వివరాల సేకరణలో సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ఏ స్టిసి సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరిండెంట్ ఎం ఏ రాజు, డిటి అన్సారి, ఇండియా నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అన్యం గోపాల్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధులకు భూక్య శ్యాంసుందర్ నాయక్, బి రాజేష్, టిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, కే వెంకట్రావు, మంకెన రమేష్, అల్లా రాంబాబు, కోడి రెక్క ఉమాశంకర్, బి ఆర్ ఎస్ వి ప్రతినిధి లింగన బోయిన సతీష్ బాబు, అమర్ బి పార్టీ ప్రతినిధి పసుమర్తి శ్రీనివాస్, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, సిపిఎం పార్టీ ప్రతినిధి డి తిరుపతి, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధులు నెల్లూరు వీరబాబు, బీఎస్పీ పార్టీ ప్రతినిధి చెరుకుపల్లి నాగేశ్వరరావు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చిమ్మపూడి పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన ముజాహిద్

**రఘునాథపాలెం ప్రభాతవార్త జూన్ 8:**

జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మరియు రఘునాథపాలెం మండల ప్రత్యేక అధికారి అయిన ముజాహిద్ నేడు చిమ్మపూడి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వంట పరిసరాలను, స్టోర్ రూమ్ ను పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముజాహిద్ మాట్లాడుతూ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం బాగుందని, వంట పరిసరాలు స్టోర్ రూమ్ చాలా శుభ్రంగా ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలలో విద్యని పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని ప్రశంసించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని వి. లలితా భవాని, ఉపాధ్యాయులు ఏ. వెంకటేశ్వరరావు, కె. వెంకటరమణ, పీ.డీ. రజిత తదితరులు పాల్గొన్నారు.





# పామాయిల్ రైతులకు శుభవార్త

- త్వరలో ఇ బయ్యారంలో స్టాక్ యార్డు ప్రారంభం
- కాంగ్రెస్ మండలా అధ్యక్షుడు పేరం వెంకటేశ్వర్లు



పినపాక, ప్రభాతవార్త, జులై 08:
మండలంలో పామాయిల్ సాగుచేస్తున్న రైతులకు శుభవార్త అందిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పేరం వెంకటేశ్వర్లరావు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం మండలం ఇ బయ్యారంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవతో ప్రభుత్వంతో చర్చించి పామాయిల్ స్టాక్ యార్డు ఏర్పాటు కోసం ఒక ఎకరం భూమిని కేటాయింపునకు చర్యలు తీసుకున్నారని చెప్పారు. త్వరలోనే పామాయిల్ స్టాక్ యార్డును ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. దీంతో పామాయిల్ రైతులు తమ పంటను విక్రయించేందుకు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తతొలిగిపోతాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించినట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

- మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్



మణుగూరు, ప్రభాతవార్త, జూలై 08:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను వంద శాతం విడుదల చేసిన సందర్భంగా బుధవారం మణుగూరులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. మణుగూరు మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్, కురం రవిల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, అధికారంలోకి రాగానే రుణమాఫీ చేయడంతో పాటు, సన్న వడ్లకు అదనంగా రూ. 500 బోనస్ అందిస్తూ రైతులను రాజును చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని కొనియాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, పీసీసీ అధ్యక్షుడికి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోలమూరి రాజు, సారంపల్లి రాంరెడ్డి, బోనగిరి శివ సైదులు, కూచిపూడి బాబు, పల్లపు తిరుమలేష్, రహీం పాషా, కూరపాటి సౌజన్య, పొదుటూరి రవి తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో వైఎస్సార్ జయంతి



మణుగూరు, ప్రభాతవార్త, జూలై 08:
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలను బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఆదేశాల మేరకు మండల, పట్టణ అధ్యక్షులు పీరినాకి నవీన్, కుర్రం రవి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ సుదీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలు తెలుసుకున్న వైఎస్సార్.. ఆరోగ్యశ్రీ, 108 సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, రుణమాఫీ వంటి చారిత్రాత్మక పథకాలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోలమూరి రాజు, సారంపల్లి రాంరెడ్డి, బోనగిరి శివ సైదులు, ఎండి రహింపాషా, కూరపాటి సౌజన్య, పొదుటూరి రవి, కలబోయిన మాధవరావు, కారం పూజిత, గాండ్ల సురేష్, మధుకిరణ్, మానస, కూచి పూడి బాబు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ ఆర్ జయంతి వేడుకలు



అశ్వాపురం, ప్రభాతవార్త, జూలై 08:
దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 77 వ జన్మదిన వేడుకలు అశ్వాపురం మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి జయంతి వేడుకలను జరుపుకొని, ఆయన రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు, మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు మాట్లాడుతూ వైఎస్ పాలన స్వర్ణయుగమని, ఆయన చేసిన కార్యక్రమాలే నేటి ప్రభుత్వ విజయానికి నాంది అన్నారు. సీనియర్ నాయకులు గాది కేశవరెడ్డి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ కొనసాగుతున్నాయని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఉమ్మడి రాష్ట్ర ప్రజల గుండెల్లో ఆయన్ను నిలిచిపోయేలా చేశాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఓరుగంటి బిక్షమయ్య, వేములపల్లి రమేష్, సర్పంచ్ లు మచ్చా నరసింహారావు, ఏనిక ఉషారాణి, ఇర్పా కవిత, కుంజా జాను, ఉపసర్పంచ్ లు హర్షా నాయక్, మేకల అంజిబాబు, మాజీ సర్పంచ్ లు బట్టా సత్యనారాయణ, కాకా రాములు, సోడే వెంకటేశ్వర్లు, ఆవుల రవి, మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, ఏనిక రవి, బొరజు సంపత్ కుమార్, బచ్చు వెంకటరమణ, మట్టా వీరభద్రారెడ్డి, ఎస్కె గాలిబ్, చెంచల రాము, తెల్లం వీరభద్రం, సింగం శ్రీధర్, పర్శిక రాధాకృష్ణ, తెల్లం నాగరాజు, చామకూరు వెంకన్న, మానాది వెంకన్న, గొల్లపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

- నిరుద్యోగ యువత వినియోగించుకోవాలి
- ఎంపిడిఓ సంకీర్త్

పినపాక, ప్రభాతవార్త, జులై 08:



నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంపిడిఓ సంకీర్త్ తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన బుధవారం మాట్లాడుతూ ఈ శిక్షణల్లో జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, బ్యూటీ థెరపిస్ట్, వేర్‌హౌస్ సూపర్‌వైజర్, గెస్ట్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్, కంప్యూటర్ హార్డ్‌వేర్ టెక్నీషియన్, మల్టీ స్కిల్ టెక్నీషియన్ (ఎలక్ట్రికల్), జనరల్ డ్యూటీ అసిస్టెంట్, సోలార్ పంప్ టెక్నీషియన్, మైక్రో ఇరిగేషన్ టెక్నీషియన్, బ్రైడల్ ఫ్యాషన్ అండ్ పోర్ట్‌ఫోలియో మేకప్ ఆర్టిస్ట్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల అర్హులైన యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు వసతి, భోజనం, శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. శిక్షణ కేంద్రాలు భద్రాచలం, ఇల్లందు, అశ్వారావుపేటలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు జూలై 15, 2026లోగా పినపాక ఎంపీడీఓ కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 79931 02529 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాటర్ మోటార్ పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 08:



లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇమీడియట్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రేపాల మదన్ మోహన్ పుట్టినరోజు సందర్భంగా ఆర్వో ప్లాంట్‌కు కొత్త వాటర్ మోటారును అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు జెడ్.సి నల్లగట్ల సత్య ప్రకాష్, మాజీ జెడ్.సి ముత్తశెట్టి నాగేశ్వరరావు, మణుగూరు క్లబ్ ప్రెసిడెంట్ దొబ్బల వెంకటప్పయ్య, విజన్ ప్రెసిడెంట్ పి. కృష్ణ, మగువ ప్రెసిడెంట్ వి. నాగదేవి, సెక్రటరీలు కత్తి రాము, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చెయ్యండి

- ప్రభుత్వ పాఠశాల కుదింపు నిర్ణయాన్ని ఉపసహరించుకోవాలి
- ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి నాగేంద్రబాబు



అశ్వాపురం, ప్రభాతవార్త, జూలై 08:
అశ్వాపురం మండలం జూనియర్ కళాశాల నందు జులై 10న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరుగు విద్యార్థుల బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ గోడ పత్రికను ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి నాగేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 27 వేల ప్రభుత్వ పాఠశాలకు 4వేల క్లస్టర్ ప్రభుత్వ పాఠశాలకు కుదింపు నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిలిపేయడం చేసే కుట్రలు చేసిందని వారు ఆరోపించారు. విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను తక్షణమే మానుకోవాలని, ప్రభుత్వ విద్యులకు తగిన బడ్జెట్ కేటాయించి ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేసి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలను అరికట్టేందుకు ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని, అదేవిధంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో పాఠ్యపుస్తకాలు యూనిఫాంలో బలవంతపు అమ్మకాలు నిలిపివేసి పేద, మధ్యతరగతి విద్యార్థులకు న్యాయమైన విద్య ఉచిత విద్యను అందించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ 7 వేల కోట్లను తక్షణమే విడుదల చేయాలని, అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండలం నాయకులు అక్కినపల్లి వెంకట్, మేకల ఉపేందర్ సప్క అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## తాడిచర్ల-2 బొగ్గు గనులు సింగరేణికే..

**- మోడీకి క్షీరాభిషేకంతో బీజేపీ సంబరాలు**

**ఇల్లందు అర్బన్, జూలై 8, ప్రభాతవార్త:**



కేంద్ర నిర్ణయంతో సింగరేణికి రూ.65 వేల కోట్ల ఆదాయం, 1,200 ఉద్యోగాలు వస్తాయని కోయగూడెం, మణుగూరు, పూసపల్లి ఓసీలకూ సింగరేణికే కేటాయింపు కోసం కృషి చేస్తామని తాడిచర్ల-2 బొగ్గు గనులను సింగరేణి సంస్థకే కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నేపథ్యంలో ఇల్లందు పాత బస్టాండ్ సెంటర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీకి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల జరిగిన సింగరేణి సమీక్ష సమావేశంలో ఎనిమిది సింగరేణి జిల్లాల బీజేపీ అధ్యక్షులు చేసిన విజ్ఞప్తి మేరకు కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి చొరవ తీసుకుని తాడిచర్ల-2 బొగ్గు గనులను సింగరేణి సంస్థకే కేటాయించేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఈ నిర్ణయానికి ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. ఈ నిర్ణయం వల్ల సింగరేణి సంస్థకు



సుమారు రూ.65 వేల కోట్ల ఆదాయం సమకూరడంతో పాటు దాదాపు 1,200 మందికి కొత్త ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగుల భవిష్యత్తు భద్రతతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి ఈ నిర్ణయం దోహదపడుతుందని అన్నారు. అదే విధంగా కోయగూడెం, మణుగూరు ఓపెన్‌కాస్ట్ గనులను కూడా సింగరేణికే కేటాయించేలా కేంద్రంతో చర్చలు కొనసాగిస్తున్నామని, ఇల్లందు పూసపల్లి ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టును కూడా త్వరితగతిన ప్రారంభించేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ గోపికృష్ణ, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోమల మహేశ్వర్, కౌన్సిల్ సభ్యుడు మవునూరి మాధవ్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సునీత, పట్టణ అధ్యక్షురాలు సుచిత్ర పాసి, జిల్లా నాయకులు పూణ్యా నాయక్, సందీప్, మండల అధ్యక్షులు బట్టు రమేష్, శంభు నాయక్, నాయిని శ్రీనివాస్, రజత్ కోరి, రాజ్‌కుమార్ పాసి తదితరులు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## తెలంగాణ పంచాయతీ సెక్రటరీస్ అసోసియేషన్ ఏకగ్రీవం

**- ములకలపల్లి మండల అధ్యక్షుడిగా కె.రాంబాబు, కార్యదర్శిగా వి.మురళీకృష్ణ**

**ములకలపల్లి, జూలై 08 ప్రభాతవార్త :**



ములకలపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం తెలంగాణ పంచాయతీ సెక్రటరీస్ అసోసియేషన్ మండల నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారి, మండల పంచాయతీ అధికారి, మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమక్షంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో ఆఫీస్ బేరర్స్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ నూతన మండల అధ్యక్షుడిగా కె. రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా వి. మురళీకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎస్. బాబు, వైస్ ప్రెసిడెంట్‌గా జి. బన్సిలాల్, జాయింట్ సెక్రటరీగా ఏ. సంజీవరావు, ట్రెజరర్‌గా ఏ. శ్వేత, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి. నాని బాబు, పబ్లిసిటీ సెక్రటరీగా ఎమ్. లక్ష్మీనారాయణ, అడ్వైజర్‌గా పి. ఉమామహేశ్వర రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ కె. శ్రీనివాసరావు, ఈ. సునేష్, పి. చంద్రశేఖర్, టి. కార్తీక్‌లు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల కార్యక్రమానికి తెలంగాణ పంచాయతీ సెక్రటరీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి డి. బాలోజీలు ముఖ్య అతిథులుగా హాజరై, నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల హక్కుల సాధన కోసం, మండల అభివృద్ధి కోసం నూతన కమిటీ బాధ్యతాయుతంగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.

## వైయస్సార్ ఆశయాలే ప్రజాసేవకు మార్గదర్శి

**ఇల్లందు, జులై 8, ప్రభాతవార్త:**

దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను బుధవారం ఇల్లందు పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైయస్సార్ చిత్రపటానికి, జగదాంబ సెంటర్‌లోని వైయస్సార్ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భోళ్ల సూర్యం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మండల రాము పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు కలిసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైయస్సార్ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైయస్సార్ ప్రజా సంక్షేమ పాలనకు ఆదర్శంగా నిలిచారని, ప్రస్తుతం తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్



ప్రభుత్వం కూడా ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలే నిదర్శనమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తి, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కమిటీ ఎన్నిక

**టేకులపల్లి, ప్రభాతవార్త:** టేకులపల్లి మండలం ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్ ఆధ్వర్యంలో గ్రామ శాఖ కమిటీ ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా లకావత్ లింబ్యా నాయక్ అధ్యక్షుడిగా నీతో పాటు కార్యదర్శులు కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు స్థానిక సర్పంచ్ పుల బంతి రవి కోరం సురేందర్ ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరారు వారందరికీ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఈది గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వైయస్సార్ అభిమానుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు

**టేకులపల్లి, ప్రభాతవార్త:**



దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి సందర్భంగా అభిమానులు సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో భూక్య బాలాజీ, నర్సింగ్ లక్ష్మయ్య, అంతోటి రాకేష్, అజయ్, డాక్టర్ కంచర్ల వెంకటేష్, పబ్లిక్ హెల్త్ నర్సాఫీసర్ చంద్రకళ, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, సూపర్వైజర్లు విజయ కౌసల్య, నర్సింగ్ ఆఫీసర్ సుస్మిత అనసూర్య విజయ, బోడ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధుల విడుదలపై పాలాభిషేకం

**టేకులపల్లి, ప్రభాతవార్త:** వానాకాలం రైతు భరోసా నిధుల విడుదలపై



ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం జిల్లా నాయకులు కోరం సురేందర్ ఆధ్వర్యంలో సంబరాలు ఈ సందర్భంగా మాట్లాడుతూ వానాకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు రైతు భరోసా నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి కి రైతుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్ ప్రసాద్, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియలో క్రియాశీలకంగా పనిచేయాలి

**- బిజెపి రాష్ట్ర నేత తాండ్ర వినోదరావు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 8:**



జాతీయ ఓటరు సమగ్ర సవరణ సర్వే (ఎస్ ఐ ఆర్) లో క్రియాశీలకంగా పని చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద రావు కోరారు. మండల పరిధిలోని బేతాళపాడు గ్రామంలో బుధవారం జరిగిన బిఎల్ఎ ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఎల్ఏలు ప్రతి ఓటర్ ఇంటికి వెళ్లి ఫామ్స్ ఫిలప్ చేసి బి ఎల్ ఒలకు అందచేయాలని కోరారు. కొన్ని ప్రాంతాల్లో జనాభా కంటే ఓట్లు ఎక్కువగా ఉన్నాయని, అలాంటి ఓట్లని గుర్తించాలని అన్నారు. ప్రతి ఓటరుకి దేశంలో ఎక్కడైనా ఒకే చోట ఓటు ఉండాలని అన్నారు. దొంగ ఓట్లను తొలగిస్తే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారం కోల్పోవాల్సి వస్తుందని భయపడుతుందన్నారు. తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖమ్మం జిల్లా సర్ కన్వీనర్ శ్యామ్ రాథోడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరి రమేష్, బిజెపి మండల అధ్యక్షుడు భూక్య రమేష్, నిమ్మటూరి రామారావు, ధారావత్ బాలకిషన్, రాంబాబు, గోపాలరావు, రవి, నవీన్, వాసు, వీరభద్రం, నరసింహారావు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చరిత్రలో నిలిచిపోయిన వైయస్ పాలన

### జనహృదయనేతకు నివాళి

### సీనియర్ నాయకులు ఇమ్మడి

కారేపల్లి,జూలై 8 ప్రభాతవార్త

నిరుపేద మధ్యతరగతి కుటుంబాలకు ఆపద్బాంధవుడుగా నిలిచి చరిత్రలో నిలిచిపోయిన వైయస్ పాలన మరువలేనిదని సీనియర్ కాంగ్రెస్ నాయకులు



ఇమ్మడి తిరుపతిరావు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో వైయస్సార్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.ముఖ్యమంత్రిగా వైఎస్సార్ పేదల సంక్షేమం,రైతుల అభ్యున్నతి,ఉచిత విద్యుత్,ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం వంటి సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు.ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మల్లెల నాగేశ్వరరావు,సంతోష్,మల్లేష్ యాదవ్,సాగర్, తోగర శ్రీను,రావుల వెంకటేష్,ఎర్నాగి సంపత్, సుధాకర్,శ్రీకాంత్,అక్కుల యశ్వంత్,రవి, సోమందుల వెంకటేశ్వర్లు,సాంబ,గుండెబోయిన వినోద్,మేకల స్వరూప,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పండితాపురం లో ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

### నివాళులర్పించిన మల్లిబాబు యాదవ్, గుజ్జర్లపూడి రాంబాబు

కామేపల్లి, జూలై 8 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలోదివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ 77వ,జయంతి వేడుకలను కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్,తోటకూరి శివయ్య వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.కేకు కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేసి ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల గుండెచప్పుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని, అవి దేశంలోనే చారిత్రాత్మకంగా ని లిచిపోయాయని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ పరిస్థితి పూర్తిగా దిగజారిన తరుణంలో రికార్డు స్థాయిలో 1500 కిలోమీటర్లు పాద యాత్ర చేసి, తిరిగి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు.వైయస్సార్ సీఎం అయిన వెంటనే ముఖ్యంగా పేద ప్రజల కనీస అవసరాలు కూడు గుడ్డ తిండి, ఆరోగ్య సంక్షేమాన్ని, విద్య,వైద్యం గుర్తించి ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇప్పించి రూపాయి కిలో బియ్యాన్ని ఇప్పించడం జరిగిందని,మేనిఫెస్టోలో రైతులకు, విద్యార్థులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉచిత విద్యుత్తు తో పాటు ఫీజు రియంబర్స్మెంట్ కొన్ని లక్షల మందిని డాక్టర్లను ఇంజనీర్ల ను చేసిన ఘనత వైయస్సార్ కే దక్కిందని అన్నారు.అన్నదాతగా, జీవన దాతగా జలయజ్ఞం ద్వారా అనే ప్రాజెక్టులు కట్టి సాగునీరు ప్రతి ఒక్కరికి అందేటట్లుగా చే సి అన్నదాతగా పేరుగాంచినారని తెలి పారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికా ర్జునరావు, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గబ్రు నాయక్, కొమ్మినేని పుల్లయ్య, ఓ బిసి సెల్ జిల్లా సభ్యులు చల్లా మల్లయ్య, ధరావత్ లాలు, పాటిబండ్ల ప్రసాద్, బాదావత్ నాగరాజు, రాయల లక్ష్మయ్య దొడ్డిగర్ల సుందరం,కాట్రాల వీరబాబు, పుచ్చ కాయల అప్పారావు,రుద్ర హనుమంతరావు బొడ్డు లక్షీ  ్మనారాయణ, భుక్య సుమన్, ఉప్పుగండ్ల భద్ర రావు, జక్కంపూడి వెం కటేశ్వర్లు, శీలం పుల్లయ్య, సత్తి వీరబాబు, సూదనపు కోటయ్య,రేగళ్ల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



## వార్త "ప్రభావం

### రహదారి ప్రక్కన నీరు వెళ్లేందుకు కాలవ ఏర్పాటు

### స్పందించిన గ్రామ పంచాయతీ

కారేపల్లి జూలై 9 ప్రభాతవార్త

రహదారి పనుల్లో కల్వర్టు నిర్మాణం విస్మరించారు అనే శీర్షికతో బుధవారం వచ్చిన వార్త కథనానికి స్పందించిన అధికారులు రహదారి



ప్రక్కన వరద నీరు పోయే విధంగా జెసిబి తో వరద కాలువ ఏర్పాటు చేశారు. మండలం బజ్జ తండ నుండి గిద్దవారిగూడెం గ్రామం వరకు సుమారు ఒక కిలోమీటరు బీటీ నిర్మాణ పనులు 2025 సెప్టెంబర్ నెలలో 82 లక్షల వ్యయంతో లింకు రహదారి నిర్మాణం పనులు ప్రారంభించారు. వాస్తవానికి రహదారి మార్గంలో గతంలో ఉన్న కల్వర్టుల నిర్మాణం చేపట్టడంతో పాటు,వరద నీరు వెళ్లే విధంగా సంబంధిత కాంట్రాక్టర్ కలవర్టు పనులు పూర్తి చేసి నిర్మాణం చేపట్టాల్సి ఉండగా సదరు కాంట్రాక్టర్ రహదారి పనులు ప్రారంభించి కంకర వేయడం పూర్తి చేశారు. గతంలో రహదారి మార్గం పై ఉన్న పాత కలవర్టును పూర్తిగా మూసివేయడంతో పాటు వరద నీరు పోవాల్సిన ప్రాంతాల్లో కలవర్టు లేకపోవడం నేడు ప్రధాన సమస్యగా మారింది. ఇటు పంచాయతీ పట్టించుకోకపోవడం అటు కాంట్రాక్టర్ కల్వర్టు నిర్మాణం చేపట్టకపోవడంతో పలు కుటుంబాలకు ఇబ్బందికరంగా మారింది.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు

వైరా టౌన్ జూలై 8 (ప్రభాతవార్త)

వైరా మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత ప్రజానేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. వైఎస్సార్ విగ్రహం మరియు చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప ప్రజానాయకుడు డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం, పేద ప్రజల అభ్యున్నతి కోసం ఆయన అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. ప్రజా సేవనే ధ్యేయంగా భావించి జీవితాంతం ప్రజల కోసం అహర్నిశలు శ్రమించిన మహానేత డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు ఎప్పటికీ మరువలేనివని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సి రెడ్డి, డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళి కృష్ణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ పణితి శ్రీనివాస్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు, ధర్నా రాజశేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలేటి నరసింహారావు, పెద్దప్రోలు లక్ష్మయ్య, కర్నాటి హనుమంతరావు, చెరుకూరి కిరణ్, ఒకటో వార్డు కౌన్సిలర్ మోర్ శ్రీకాంత్, గోరంట్ల పిచ్చరావు, కన్నెగటి నగేష్, గొల్లపూడి కృష్ణారావు, ఆది ఆనందరావు, ఏదునూరి శ్రీను (బుజ్జి), తాళ్ళ వరసంతరావు, నారపోగు రవి, బొడ్డు కృష్ణ, షేక్ ఖమ్మం మీరా, దురిశెట్టి నరసింహారావు, ముత్యాల కోటేశ్వరరావు, నంద్రు గోపి, రేచర్ల నాగేశ్వరావు, ఏదునూరి రాము, ఏదునూరి కోటయ్య, షేక్ రహీమ్ (పండు), కార్లకంటి రాజా, కంభంపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.






## ఏన్కూరులో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు.

### వైయస్ రాజశేఖర్ రెడ్డి కౌంస్య విగ్రహానికి పాలభిషేకం.

ఏన్కూరు, జూలై 08, ప్రభాతవార్త

:మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుక లను కాంగ్రెస్ పార్టీ నాయకులు..శ్రేణులు ఘనంగా నిర్వహించారు.దీనిలో భాగంగా..మండల కేంద్రమైన ఏనుకూరు లోని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్ ఆధ్వర్యంలో..మండల నాయకులు..కాంగ్రెస్ పార్టీ శ్రే ణులు ప్రధాన సెంటర్ నందు ఉన్న దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి కౌంస్య విగ్రహానికి పాలాభిషేకం చేసి..పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి.. కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయ కులు మాట్లాడుతూ.. వైయస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉండగా చేపట్టిన సంక్షేమ పథకాలకు ద్వారా ప్రజల గుం డెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.వైయస్ ఆర్ కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు..ఆ యన ఒక అర్హత కలిగిన వైద్యుడు కూడా..వారి కష్టాలను ప్రత్యక్షంగా చూసిన ప్రజా బంధువుగా ఆయన గుర్తింపు పొందాలని అన్నారు.భారతదేశ రాజకీయాలలో..ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల చరిత్రలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్ర స్థానం ఒక సువర్ణ అధ్యాయమని..ఆయన ప్రవేశపెట్టిన విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలు లక్షలాది కుటుంబాల జీ వితాలలో వెలుగులు నింపాయని..ఆయన భౌతికంగా మనకు దూరమైనప్పటికీ..ఆయన అందించిన పాలన..చూ పిన ప్రజాదరణ నేటికి సజీవంగా ఉన్నాయన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ పేరు తెలియని వారు తెలుగు రాష్ట్రా ల్లోనే ఉండరంటే అతిశక్తి కాదు..తన పాలన సంక్షేమ కార్యక్రమాలతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పై చెరగని ముద్ర వేశారు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు.వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు మొదలుకొని..ఆరోగ్యశ్రీ.. ఫీజు రియంబర్స్ మెంట్..జల యజ్ఞం..పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు.ఆనాడు ఒంటి చేతితో కాంగ్రెస్ పార్టీ ని రెండుసార్లు కేంద్రంలోనూ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ను అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు.ప్రజా ప్రస్థానం పేరిట రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి ..ప్రజలలో చైతన్యం తీసుకొచ్చారని అన్నారు.వినూత్నమైన సంక్షేమ పథకాలకు హామీ ఇస్తూ ప్రజల మన్నల ను పొందారని అన్నారు.వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు ఇస్తామంటూ సంచలనం ఆయన ఇవ్వడమే కాక..అధి కారం చేపట్టిన తర్వాత ప్రమాణస్వీకారం చేసిన వేదికపైనే తొలి సంతకం అమలు చేసి చూపారని అన్నారు.పేదవా డు..గొప్పవాడు కావాలి..రైతు రాజు కావాలి అని కలుగని వాటిని సహకారం చేసిన గొప్ప నాయకుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వర రావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగ్గులోతు లచ్చిరాం నాయక్,కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు ని మ్మల నాగేశ్వరరావు,ఓబీసీ మండల అధ్యక్షుడు మొగిలి నాగరాజు,మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీ టీసీ మేడా ధర్మారావు,వాసిరెడ్డి నాగేశ్వరరావు,భూక్యా లాలు నాయక్,మాలోతు నరసింహారా వు,పూర్ణకంటి మైస వరావు,భూక్యా చందులాల్ నాయక్,గాలిబ్,గుర్రం రవి,పఠాన్ మజీద్ ఖాన్,ధనసరి నవీన్,చందమామ నరసింహ రావు,పఠాన్ మజీద్ ఖాన్,ఆది నరసింహారావు,భూపతి వెంకటేష్,అజ్మీర సురేష్,పెద్దబాబు,నిమ్మల నరేందర్,షేక్ నన్నే ఖాన్,పంత గాని నరేష్,తదితరులు పాల్గొన్నారు.



## ఓవర్‌మ్యాన్ గ్రేడ్‌బి ప్రమోషన్లు ఇవ్వాలి...

**- సింగరేణి జీఎంకు ఎఐటియుసి వినతిపత్రం...**



**సత్తుపల్లి జూలై 8 ప్రభాతవార్త:**

కేడర్ స్కీమ్ ప్రకారం అర్హులైన సీనియర్ మైనింగ్ సర్దార్లు (ఓఎంహెచ్)కు వెంటనే ఓవర్‌మ్యాన్ గ్రేడ్‌బి ప్రమోషన్లు కల్పించి, అప్పటి వరకు వారి హోదాకు సంబంధించిన విధులనే అప్పగించాలని కోరుతూ ఎఐటియుసి నాయకులు బుధవారం సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఎఐటియుసి సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ 2016, 2017 బ్యాచ్‌లకు చెందిన సీనియర్ మైనింగ్ సర్దార్లు కేడర్ స్కీమ్ ప్రకారం మూడేళ్ల సర్వీసు పూర్తి చేసినప్పటికీ,ఓవర్‌మ్యాన్ ఖాళీలు లేవు అనే కారణంతో వారి ప్రమోషన్లనిలిపివేశారని తెలిపారు.మరోవైపు ప్రమోషన్లు ఇవ్వకుండా వారితో ఓవర్‌మ్యాన్ విధులు నిర్వహింపజేయడం వల్ల సంస్థలో వాస్తవ ఖాళీలు ప్రతిబింబించడం లేదన్నారు,దీంతో అర్హులైన ఉద్యోగులకు రావాల్సిన ప్రమోషన్లు దాదాపు మూడేళ్లుగా ఆలస్యమవుతున్నాయని సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు.కేడర్ స్కీమ్ ఉద్దేశ్యానికి విరుద్ధంగా కొనసాగుతున్న ఈ విధానాన్ని వెంటనే సవరించాలని, అర్హులైన అందరికీ ఓవర్‌మ్యాన్ గ్రేడ్‌బి ప్రమోషన్లు కల్పించాలని, అప్పటి వరకు సీనియర్ మైనింగ్ సర్దార్లతో ఓవర్‌మ్యాన్ విధులు నిర్వహింపజేయరాదని డిమాండ్ చేశారు. అలాగే సంస్థలోని ఓవర్‌మ్యాన్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. డిమాండ్లను నెరవేర్చని పక్షంలో ఈ నెల 22వ తేదీ తొలి షిఫ్ట్ నుంచి సీనియర్ మైనింగ్ సర్దార్లు కంపెనీ జారీ చేసిన ఆఫీస్ ఆర్డర్ ప్రకారం మైనింగ్ సర్దార్ విధులు మాత్రమే నిర్వహిస్తారని సుధాకర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోపీ.సూర్యప్రకాశ్, ఆర్. భరణి, ఎల్. సుశీల్ కుమార్, టీ. ఉపేంద్ర చారి, చి. సత్యప్రకాశ్, ఎస్. రాజ్‌కుమార్, ఎస్. రవీందర్, ఉపేంద్ర, అప్పసర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ ఫార్మ్స్ డిజిటైజేషన్ పురోగతిపై క్షేత్రస్థాయి తనిఖీ



**కల్లూరు, జులై 08, ప్రభాతవార్త:**

సబ్‌కలెక్టర్ కల్లూరు మండలంలోని విజ్ఞాన్ స్కూల్ రోడ్డులో గల పోలింగ్ స్టేషన్ నెం. 105, 102లలో ఎన్యూమరేషన్ ఫార్మ్స్ డిజిటైజేషన్ పురోగతిపై క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించి, పనుల పురోగతిని పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేశారు.

## నూతన డ్రైనేజీ సిసి రోడ్ల పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**కల్లూరు, జులై 08, ప్రభాతవార్త:**

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో రూ. 15 కోట్ల నగర అభివృద్ధి పనులలో భాగంగా 11వ వార్డు కౌన్సిలర్ కృష్ణం శెట్టి లక్ష్మీ ్మ కొండలు ఆధ్వర్యంలో జరుగుతున్ననూతన డ్రైనేజీ సిసి రోడ్ల పనులను బుధవారం కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, కమిషనర్ సాయి కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు, టౌన్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, నాయకులు పసుమర్తి చంద్రరావు, కౌన్సిలర్స్ యాసా నాగమణి శ్రీకాంత్, గుండ్ల పుల్లారావు, నాయకులు గురవయ్య జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ధరావత్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఉపాధి హామీ చట్టాన్ని ఉప సవహరించు కోవాలి

**- ఎంజిఎన్ఆర్ఎస్ఈజిఏ చట్టాన్ని కొనసాగించాలి**

**- విద్యుత్ సంస్కరణలను వ్యతిరేకిస్తూ సిఐటియు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా సదస్సు**




**ప్రభాతవార్త గాంధీ చౌక్ జులై 8:**

కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఈజీఏ) ను రద్దుచేసి వి వి జి రామ్ జి చట్టాన్ని అమలు చేయవద్దని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని విద్యుత్ సంస్కరణలను వ్యతిరేకిస్తూ సిఐటియు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఖమ్మం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో బుధవారం నాడు మంచి కంటి భవనంలో ఖమ్మం జిల్లా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట రాములు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త ఉపాధి హామీ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకొని ప్రస్తుతం అమలులో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధిని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాన్ని తెచ్చిందని, బిజెపి ఆర్ఎస్ఎస్ మొదటి నుంచి ఉపాధి హామీ చట్టాన్ని వ్యతిరేకంగా వ్యవహరించాయని అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు తగ్గించటం, వేతనాల పెంపును నిరక్ష ్యం చేయడం మెటీరియల్ నిష్పత్తిని మార్చడం వంటి చర్యల ద్వారా చట్టాన్ని బలహీనపరిచారని ఇప్పుడు కొత్త చట్టం పేరుతో అసలు చట్టాన్ని రద్దు చేసే ప్రయత్నం జరుగుతుందని ఘాటుగా విమర్శించారు. వంద రోజులు ఉపాధి హామీని 125 రోజులకు పెంచుతున్నామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, దానికి తగిన నిధులు కేటాయించలేదని విమర్శించారు. దేశవ్యాప్తంగా సుమారు 7.65 కోట్ల మంది యాక్టివ్ కార్మికులకు సంవత్సరానికి 125 రోజుల పని కల్పించాలంటే సుమారు 3.30 లక్షల కోట్లకు పైగా అవసరం అవుతుందని అయితే కేంద్రం కేవలం 97 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించిందన్నారు. మిగిలిన భారాన్ని రాష్ట్రాలు భరించడం అసాధ్యమని తెలియజేశారు. ఉపాధి హామీ కార్మికుల వేతనాల విషయంలో కూడా కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందని విమర్శించిన ఆయన తెలంగాణలో గత ఏడాది రూ. 37 రూపాయలు ఉన్న రోజువారి వేతనాన్ని కేవలం రూ. 38 రూపాయలకు మాత్రమే పెంచటం అన్యాయం అన్నారు పెరుగుతున్న ద్రవయోల్బణం, జీవన వ్యయాలను దృష్టిలో ఉంచుకొని సంవత్సరానికి రూ.200 రోజులు పని కల్పించాలని రోజువారి వేతనాన్ని సుమారు రూ. 800 రూపాయలకు పెంచాలని, పట్టణ ప్రాంతాలకు కూడా ఉపాధి హామీ విస్తరించాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్ రద్దు, కనీస వేతనం నెలకి రూ. 26,000 కనీస మద్దతు ధర (ఎమ్మెస్ )వి వి జి రామ్ రద్దు, ఎం జి ఎస్ ఆర్ ఏ జి ఏ పునరుద్ధరణ, విద్యుత్ ప్రైవేటీకరణ నిలుపుదల, మరియు గుర్తించిన ప్రాధాన్యత డిమాండ్లను ప్రాతిపదికన క్యాంపెయిన్ గ్రామ, వార్డు, డివిజన్ ప్రాతిపదికగా క్షేత్రస్థాయిలో నిర్వహించాలని అవసరమైన కరపత్రాల ముద్రణ, గ్రూప్ మీటింగులు, డోర్ టు డోర్ ద్వారా గ్రామస్థాయి ప్రజలను కలుసుకోవడం తదితర రూపాల్లో ప్రణాళిక బద్ధంగా క్యాంపెయిన్ నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్యాణ వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని. రమేష్, నున్న నాగేశ్వరరావు, బొంతు. రాంబాబు పొన్నం వెంకటేశ్వరరావు, తుమ్మ విష్ణువర్ధన్, బండి రమేష్ ,పి రమ్య, రాజ్యం తదితరులు పాల్గొన్నారు.




## మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు...

**- పాల్గొన్న ఎమ్మెల్యే, చైర్ పర్సన్...**

**సత్తుపల్లి జులై 8 ప్రభాతవార్త:**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు సత్తుపల్లి పట్టణంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న ఆయన విగ్రహానికి అసెంబ్లీ లైబ్రరీ కమిటీ చైర్ పర్సన్, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హాజరై విగ్రహం వద్ద కేక్ కట్ చేసి పలువురికి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం ఆయనవిగ్రహానికి పూలమాలు వేసిఘనంగానివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకుచేసిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఇప్పటికీ ప్రజల హృదయాల్లోనిలిచిపోయాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహానా కమల్ పాషా, బొంతు సుమలత వేణు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, మండల పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, గాదె చెన్నారావు, కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు, తోట సుజలా రాణి, ఇరువాడ అపర్ణ నాగభూషణం, తదితర కౌన్సిలర్లతోపాటు కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మహమ్మద్ కమల్ పాషా, పింగళి శామ్యూల్, జక్కుల ప్రభాకర్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరైన వారిలో ఉన్నారు.

## కల్లూరులో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

**కల్లూరు, జులై 08, ప్రభాతవార్త:**

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ మరియు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో కల్లూరు మెయిన్ రోడ్డు నందు ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. వైఎస్సార్ జన్మదిన సందర్భంగా నాయకులు అందరి సమక్షంలో కేక్ కట్ చేసి, ప్రజలకు పులిహోర పంపిణీ చేశారు. అనంతరం కల్లూరు ప్రభుత్వ హాస్పిటల్ నందు రోగులకు రొట్టెలు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు, టౌన్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, కౌన్సిలర్స్ పెద్ద బోయిన నరసింహారావు, కృష్ణంశెట్టి లక్షీ ్మ కొండలు, యాస నాగమణి శ్రీకాంత్, బీరెల్లి మాధవరావు, జిల్లెల్ల స్వాతి భాస్కర్ రెడ్డి, గుండ్ల పుల్లారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండూరు కిరణ్, పసుమర్తి చంద్రరావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కర్నాటి అప్పిరెడ్డి, కీసర మోహన్ రెడ్డి, పెదబోయిన శ్రీను, వైకుంతపు శ్రీను, యేసు రెడ్డి, మాడిశెట్టి శ్రీను, ఎంగల పెంటయ్య, గురవయ్య, ప్రభాకర్, సురేష్, ఆళ్ళకుంట నరసింహారావు, బైర్ల కాంతారావు, షేక్ బాజీ, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ధరావత్ రవికుమార్, కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేసుకున్నారు. కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు మరియు స్థానిక ప్రజల నుండి విశేష స్పందన లభించింది.



## గంజాయి పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసాం

### సారా చుక్క లేకుండా చేయటమే లక్ష్యం

### ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ వి.సోమిరెడ్డి వెల్లడి

*నేలకొండపల్లి, జూలై 8 ప్రభాతవార్త:*

గంజాయి రవాణాను అరికట్టేందుకు జిల్లా సరిహద్దులలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ వి.సోమిరెడ్డి వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని ప్రొబిషన్, ఎక్సైజ్ కార్యాలయంను ఆయన సందర్శించారు. నూతన ప్రొహిబిషన్, ఎక్సైజ్ కార్యాలయం భవనం ప్రారంభంకు సంబంధించిన ఏర్పాట్లును ఆయన



పరిశీలించారు. తక్షణమే సౌకర్యాలను ఏర్పాటు చేయాలని, వారం రోజులలో నూతన ప్రొబిషన్, ఎక్సైజ్ కార్యాలయాన్ని ప్రారంభించాలని ఆయన ఆదేశించారు. ఎక్సైజ్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో సోమిరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా లోకు గంజాయి ఎట్టి పరిస్థితులలో రాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా సరిహద్దులలో ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. బోర్డర్ లో మొబైల్ టీమ్ లు నిత్యం పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సారా చుక్క లేకుండా చేయటమే తమ శాఖ లక్ష్యమని పేర్కొన్నారు. ఎక్కడైనా సారా తయారీ, విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం ఇస్తే తక్షణమై చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. జిల్లాలో బైండోవర్ కేసుల పై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. బైండోవర్ ను ఉల్లంఘిస్తే జైలు శిక్ష మరియు రూ.1 లక్ష జరిమానా తప్పదని ఆయన హెచ్చరించారు. గతంలో బెల్లం విక్రయాలు చేసిన వారి ప్రాంతాలను రెగ్యూలర్ గా తనీఖీలు చేస్తామన్నారు. మాదక ద్రవ్యాల విక్రయాలను అడ్డుకునేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్ధులకు వచ్చే నెల నుంచి మధ్యాహ్నం భోజనం

### ప్రయోగత్మకంగా మధిర, ఖమ్మం కాలేజీలలో ప్రారంభం

### జిల్లా ఇంటర్ విద్యాధికారి కె.రవిబాబు వెల్లడి

*నేలకొండపల్లి, జూలై 8 ప్రభాతవార్త:*

ఇంటర్మీడియట్ విద్యార్థులకు వచ్చే నెల నుంచి మధ్యాహ్నం భోజనం కార్యక్రమంను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ కె.రవిబాబు వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఆయన సందర్శించారు. తరగతి గదులకు వెళ్లి బోధనను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య గురించి ఆధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రవి బాబు మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ లో ఈ ఏడాది నమోదు సంఖ్య పెరిగిందన్నారు. జిల్లా లోని 21 ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో ప్రస్తుతం ప్రధమ సంవత్సరంలో 2300 మంది, ద్వితీయ సంవత్సరం లో 2850 మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు. విద్యార్థులకు ఉచిత పుస్తకాలను అందించినట్లు తెలిపారు. జిల్లాలో మదిర ఖమ్మం ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో ప్రయోగత్మాకంగా మధ్యాహ్నం భోజనం కార్యక్రమం ను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. అందుకు సంబంధించిన టెండర్ల ను పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ కాలేజీలలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సభను విజయవంతం చేయాలి

*నేలకొండపల్లి, జూలై 8 ప్రభాతవార్త:*

ఈ నెల 10 వ తేదీన జగన్నాధపురంలో జరిగే సీఎం రేవంత్ రెడ్డి సభ ను విజయవంతం చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశంను



నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యం.యర్రయ్య మాట్లాడుతూ మండలం నుంచి స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతుల ను తరలింపు విషయంలో ఆయా శాఖల అధికారులు తగిన ఏర్పాట్లు తీసుకోవాలని సూచించారు. ప్రతీ బస్సు కు ఒక ఇంచార్జీని నియమించాలని సూచించారు. బస్సులు ప్రారంభం నుంచి తిరిగి గమ్యం చేరే వరకు ఇంచార్జీలు బాధ్యతలు తీసుకోవాలని చెప్పారు. మండలం నుంచి పెద్ద ఎత్తున తరలించాలని సూచించారు. గ్రామాలలో గ్రామ దీపికలతో విస్తృతంగా ప్రచారం చేయించాలని సూచించారు. గురువారం జరిగే సమ్మేళనం కు మండలం నుంచి మూడు బస్సులు సిద్ధం చేసినట్లు తెలిపారు. కావునా రైతులు సకాలంలో బస్సు ల వద్దకు చేరుకోవాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి ఎంపీఓ యం.శ్రీనివాసరావు, ఐకేపీ ఏపీఎం సురేందర్, మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఏఈవో అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

*నేలకొండపల్లి, జూలై 8 ప్రభాతవార్త:*

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకుని బుధవారం నేలకొండపల్లి నందు మండల కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేర్వేరుగా వైఎస్ఆర్



జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగూరి వాసవి జన్మ దినోత్సవ వేడుకలు కూడా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ చిత్రపటానికి పలువురు నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే, బర్త్ డే కేక్ లను కట్ చేసి అందరికీ పంచారు. అనంతరం పులిహోర పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, వివిధ గ్రామాల సర్పంచులు రాయపూడి రామారావు, కుక్కల నరేష్, కాంగ్రెస్ నాయకులు బచ్చలకూరి నాగరాజు, రేగూరి హనుమంతరావు, దోసపాడు చంద్రశేఖర్, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, పసుపులేటి శ్రీలత, పసుపులేటి ఉపేందర్, లక్కం ఏడుకొండలు, జెర్రిపోతుల సత్యనారాయణ, మైసా శంకర్, కొమ్మూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొంగరలో మరో అతి పురాతన విగ్రహం లభ్యం

*నేలకొండపల్లి, జూలై 8 ప్రభాతవార్త:*

కొంగర గ్రామంలో బుధవారం మరో విగ్రహం లభ్యమైంది. రఘునాథ్ భట్టర్ అనే రైతు పొలంలో మట్టి చదును చేస్తుండుగా మంగళవారం 200 ఏళ్ల నాటి విగ్రహం బయటపడిన విషయం విధితమే. అదే ప్రాంతంలో బుధవారం వ్యవసాయం పనులు చేస్తుండుగా శివుడు విగ్రహం బయటపడింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పురాతన కాలం నాటి విగ్రహం లభించిన చోట ఒక పెద్ద గ్రామం ఉండేదని ఇంకా ఇక్కడ మరో 5 విగ్రహాలు ఉండే అవకాశం ఉందని పలువురు వేదపండితులు, అర్చకులు పేర్కొంటున్నారు. ఆ ప్రాంతం అంతా దేవాలయాలు, పెద్ద గ్రామం ఉంటుందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. అయితే, ఈ ప్రాంతంను పురావస్తుశాఖ, దేవాదాయ శాఖ అధికారులు సందర్శించి పురాతన కాలం



నాటి విగ్రహాలు, సంపద లభించే అవకాశాలు ఉన్నందున వాటిని పరిరక్షించాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు అంటున్నారు. ఒకే చోట రెండు పురాతన విగ్రహాలు లభ్యం కావటంతో స్థానికులు పెద్ద సంఖ్యలో చేరుకుని పూజలు చేస్తున్నారు.




## ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిన జననేత

### నాటి పథకాలే నేడు ప్రజలకు దిక్సూచి

### మండల అధ్యక్షులు తోటకూరి

*కారేపల్లి,జులై 8 ప్రభాతవార్త*

ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిన జననేత వైయస్సార్ పథకాలే నేడు ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు అన్నారు. మండల కేంద్రం సినిమా హాల్ సెంటర్ వైయస్సార్ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 77వ జయంతినీ పురస్కరించుకొని వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా తోటకూరి రాంబాబు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తలారి చంద్రపకాష్,లు మాట్లాడుతూ.పేదల సంక్షేమం కోసం ఆయన అమలు చేసిన పథకాలు దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ప్రజల కోసం ఎలా జీవించాలో, ఎలా పోరాడాలో నేర్పిన నాయకుడు రాజన్న అని పేర్కొంటూ ఆయన లేని లోటు ఎప్పటికీ తీరనిదని అన్నారు.చెరగని చిరునవ్వుతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయులు వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వాడ వాడల ఒక పండగలా జరపడం హర్షణీయమని అన్నారు.ఆయన ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు వాటి ద్వారా ప్రతి కుటుంబం ఏదో ఒక రూపంలో లబ్ధి పొందారని అన్నారు.ఉచిత విద్యుత్,ఆరోగ్యశ్రీ ఫీజు రీయింబర్స్మెంట్,వైయస్సార్ హయాంలో ప్రవేశపెట్టిన కొన్ని పథకాలు ఇప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోయాయన్నారు. ప్రభుత్వాలు మారిన నేటికీ ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నారంటే, ఆయనకు ప్రజలపై ఉన్న అభిమానం ముందు చూపు దొరణి ఏ పాటితో స్పష్టంగా అర్థం చేసుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి నాయక్,మాజీ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్,పెద్ద బోయిన ఉమాశంకర్,సర్పంచులు మేదరి ప్రతాప్ (టోనీ), బానోత్ హీరోలాల్,వాంకుడోత్ హనుమంతు, సీనియర్ నాయకులు సురేందర్ మనియార్, విష్ణువర్ధన్ రెడ్డి,భీముడు,వాంకుడోత్ గాంధీ,నాగులు నాయక్,షఫీ,మజీద్ పాషా,తాజుద్దీన్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఆబ్కారి చట్టానికి తూట్లు

**రాష్ట్ర సరిహద్దుల్లో జోరుగా బెల్ట్ షాపులు**

**బెల్ట్ షాపుల వద్ద గుబాలిస్తున్న గంజాయి**

**చతికిలబడ్డ నియంత్రణ యంత్రాంగం**



**సత్తుపల్లి జూలై 8 ప్రభాతవార్త**

ధనార్జనే ధ్యేయంగా మద్యం సిండికేట్ మాఫియా కట్టుదిట్టమైన పకడ్బందీగా ఉన్న తెలంగాణ ఆబ్కారి చట్టం నిబంధనలను సైతం తూట్లు పొడిచి లెక్కలేకుండా ఎమ్మార్పీ రేట్లు కన్నా అత్యధికంగా విక్రయిస్తూ మద్యం ప్రియుల జేబులకిచిల్లు పెడుతున్నారని విమర్శలు వస్తున్నాయి. రోజంతా కూలీనాలీ చేసుకుని సంపాదించిన డబ్బులు మొత్తం మద్యానికి బానిసై బెల్టు షాపుల్లోనే మందుకు పెడుతున్నారని పేద కుటుంబాల మహిళలు రోధిస్తున్నారు. తెలంగాణ ఆబ్కారి చట్టంలోని చాప్టర్ 4 లో చెప్పిన విధంగా ఏ వ్యక్తి అయినా సరే ఒక్క బాటిల్ ను కూడా అమ్మటానికి వీల్లేదు అనేది స్పష్టంగా చెప్పబడింది. కానీ ఇక్కడ ఆ చట్టం అనేది మద్యం సిండికేట్ మాఫియా కు కనిపించకపోవడం విడ్డూరంగా ఉంది. ఇంత కళ్ళ ముందు వివరీతంగా మద్యం అమ్మకాలు జరుగుతున్న బాధ్యతగల ఎక్సైజ్ శాఖకు కనిపించకపోవడం మరో విడ్డూరంగా ఉంది. రాష్ట్ర సరిహద్దు మండలాల్లో జోరుగా బెల్టు షాపులు...నియోజకవర్గ పరిధిలోని రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న ఏం సురు, పెను బల్లి, కల్లూరు, మండలాల్లోని పలు గ్రామాలు ఆంధ్ర రాష్ట్ర సరిహద్దున ఉండటంవల్ల ఆయా గ్రామాల్లో బెల్ట్ షాపులు జోరు గా కొనసాగుతున్నాయని ఆయా గ్రామాల ప్రజల నుంచి ఆరోపణలు వస్తున్నాయి. తెలంగాణ ఆబ్కారి చట్టం17/1968 లోని మొదటి ఏడు చాప్టర్లోని నిబంధనల ప్రకారం ప్రభుత్వం ద్వారా ఆమోదం పొందబడిన దుకాణాల నుంచి మాత్రమే అమ్మకాలు ఉండాలని, దొంగ దిగుమతులు, ఎగుమతులు గాని ఉంటే సంబంధిత ప్రభుత్వ శాఖ పర్యవేక్షణలో నియంత్రించాలని, లేనిచో అట్టి బాధ్యత గల అధికారులపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టంగా చెప్ప బడింది. ఇంత పకడ్బందీ చట్టం ఉన్నప్పటికీ మ ద్యం సిండికేట్ ఖాతర్ చేయకపోవడం విశేషం. రాష్ట్ర సరిహద్దులు గల ఏంసూరు మండలం లోని అమ్మపాలెం, సత్యనారాయ ణపురం, కొండగట్ల, వెంకటాపురం, భరిణిపాడు, దుద్దె పూడి, తదితర గ్రామాల్లో, పెనుబల్లి మండలం ముత్తగూడెం, పేరువంచ, తదితర గ్రామాల్లో, కల్లూరు మండలం వెన్నవెల్లి, చెన్నూరు, చిన్న కోరుకొండ, తదితర గ్రామాలు ఆంధ్ర సరిహద్దున ఉండటంవల్ల ఈ గ్రామాల్లో బెల్ట్ షాపు లు విచ్చలవిడిగా ఏర్పాటు చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో మద్యం కి, మన రేట్లు తో పోలిస్తే కొన్ని మద్యం బ్రాండ్లు తక్కువగా ఉండటంతో సరిహద్దును గల ఆ రాష్ట్రం నుంచి కూడా కొన్ని బ్రాండ్ల మద్యం తీసుకొచ్చి బెల్ట్ షాపుల్లో ఇక్కడ విక్రయిస్తున్నారని ప్రచారం జరుగుతుంది. ఇక్కడ బెల్ట్ షాపుల్లోనే కొన్ని బ్రాండ్ల మద్యం తక్కువ రేట్లు ఉంటున్నాయని ఆంధ్ర వాళ్ళు కొనుగోలు చేసుకుని వెళ్తున్నారని ప్రచారం లేకపోలేదు. ఈ సరిహద్దు రాష్ట్రాల్లోని బెల్ట్ షాపులు వారు మద్యం ఇచ్చిపుచ్చు కునే ధోరణితో వ్యాపారాలు కొనసాగుతున్నాఅని ప్రచారం జరుగుతుంది.

**బెల్ట్ షాపుల వద్ద గుబలిస్తున్న గంజాయి**

పైమండలాల్లోని ఆంధ్ర రాష్ట్ర సరిహద్దున గల గ్రామాల్లో అనుమతి లేకుండా కొనసాగుతున్న బెల్ట్ షాపుల వద్ద కొంతమంది ఆకతాయిలు గంజాయి గ్రాము, 10 గ్రాములు, చొప్పున పొట్లాలు గట్టి అమ్మకాలు కొనసాగిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. గంజాయి మత్తుకు బానిసైన యువకులు ఈ బెల్ట్ షాపుల అడ్డాకు వచ్చి ఆంధ్రా నుంచి తెలంగాణలోకి చొరబడి వచ్చిన ఆకతాయిలు గ్రాము, 10 గ్రాములు, చొప్పున పొట్లాలు గట్టి పొట్లం 50 రూపాయల నుంచి 500 రూపాయలు చేసి అమ్ముతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇట్టి గంజాయిని యువకులు సిగరెట్లు, బీడీలలో పెట్టుకొని తాగుతున్నట్లు పలువురు వ్యక్తం చేస్తున్నారు. గత ఐదు రోజుల క్రితం సత్తుపల్లి పోలీసులకు మండల పరిధిలో రేజర్ల గ్రామ సమీపంలో 89 లక్షల రూపాయల విలువైన 166 కేజీల గంజాయిని ఓ వ్యక్తి వద్ద నుంచి పట్టుకొని అతని వద్ద కారును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయటం విధితమే. ఈ ప్రాంతంలో ఇంత పెద్ద మొత్తంలో గంజాయి పట్టుకోవడంతో రెండు రాష్ట్రాల సరిహద్దుల్లోని బెల్ట్ షాపులు వద్ద ఈ గంజాయి ఆకతాయిల అమ్మకాలు కొనసాగి స్తున్నారని ప్రచారం బట్టి అనుమానాలు కలుగు తున్నాయి. ఈ బెల్టు షాపుల వద్ద ఆంధ్ర, తెలం గాణ, రాష్ట్రాలకు చెందిన ఆకతాయిలు ఎవరు అమ్ముతున్నారోనేది సంబంధిత శాఖల వారు నిఘ పెట్టి నియంత్రించాల్సి ఉంది.



## కేంద్ర సెక్రటరీ (కోఆర్డినేషన్) నిర్వహించిన విసిలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**తెలంగాణలో చేపట్టిన నీటి పారుదల, రైల్వే ప్రాజెక్ట్ ల పెండింగ్ భూసేకరణ అంశాలపై సమీక్ష**

**కాజీపేట-విజయవాడ మూడో రైల్వే లైన్ భూసేకరణపై సమీకాజీపేట-విజయవాడ మూడో రైల్వే లైన్ ప్రాజెక్టులో ఖమ్మం జిల్లాలో పెండింగ్ భూసేకరణ పూర్తయినట్లు వెల్లడి**

**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:**

న్యూఢిల్లీ కేబినెట్ సెక్రటేరియట్ నుండి సెక్రటరీ (కోఆర్డినేషన్) మనోజ్ గోవిల్ బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే తెలంగాణలో చేపట్టిన నీటి పారుదల, రైల్వే ప్రాజెక్టుల పురోగతిని, కాజీపేట- విజయవాడ మూడో రైల్వే లైన్ (విద్యుదీకరణతో సహా) ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ అంశాలపై సమీక్షి ంచారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాకు సంబంధించి కాజీపేట- విజయవాడ మూడో రైల్వే లైన్ విద్యుదీకరణ ప్రాజెక్టు కోసం పెండింగ్ లో ఉన్న 0.786 హెక్టార్ల భూసేకరణను 2026 మే నెలలో పూర్తి చేసి సమస్యను పరిష్కరించినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వీడియో కాన్ఫరెన్స్ లో వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్డీసి సదానందం, సంబంధిత శాఖల అధికారులు, కలెక్టరేట్ భూసేకరణ విభాగ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ భూసేకరణ సర్వేను వేగవంతం చేయండి : కలెక్టర్ అంకిత్

**ములకలపల్లి, జూలై 08 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో చేపడుతున్న సీతా రామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ భూసేకరణ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీ లించారు. ఈ సం దర్భంగా భూసే కరణ సర్వే పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన, పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యానికి తావివ్వకుండా సర్వే పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించే సమయంలో ఏవైనా సమస్యలు లేదా ఇబ్బందులు ఎదురైతే, వాటిని వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. ములకలపల్లి గ్రామ పరిధిలో మొత్తం 160 ఎకరాల భూమికి గానూ, ఇప్పటివరకు 22 ఎకరాల సర్వే పూర్తయినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ.. మిగిలిన భూమికి కూడా ఒక ప్రణాళికాబద్ధంగా సర్వే చేపట్టి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. భూ సర్వే నిర్వహించే సమయంలో ప్రతి భూయజమాని వివరాలతో పాటు, సదరు భూమిలో ఉన్న బోర్లు, సాగులో ఉన్న పంటలు, ఆయిల్ పామ్ తోటలు, ఇతర శాశ్వత ఆస్తుల వివరాలను క్షుణ్ణంగా, అత్యంత కచ్చితంగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. భూసేకరణ ప్రక్రియ అంతా పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ములకలపల్లి తహసీల్దార్ స్వాతి బిందు, ఇరిగేషన్ శాఖ అధికారులు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల వినతులను సత్వరమే పరిష్కరించాలి

**బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూర్చాలి**

**సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**




**కొత్తగూడెం క్రైమ్, జూలై 8 ప్రభాతవార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల సైబర్ వారి యర్స్, స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు జిఆర్ఎం, ఎంఆర్ఎం సంబంధించి ప్రత్యేక శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో గ్రీవెన్స్ రెడ్రెస్సల్ మాడ్యూల్ (జిఆర్ఎం), మనీ రెస్టొరేషన్ మాడ్యూల్ (ఎంఆర్ఎం)ల విని యోగం, అమలు విధానం, ప్రజ ప్రయోజ నాలపై సమగ్ర అవగాహన కల్పించారు. సైబర్ నేరాల్లో ప్రమేయం లేకపోయినా దర్యాప్తు ప్రక్రియలో బ్యాంకు ఖాతాలు లేదా నగదు ఫ్రీజ్ అయిన పౌరులు జిఆర్ఎం ద్వారా తమ వినతులను సంబంధిత బ్యాంకులకు సమర్పించుకోవచ్చని, సంబంధిత అధికారులు పరిశీలించి నిబంధనల మేరకు అర్హులైన వారి బ్యాంకు ఖాతాలను డీ ఫ్రీజ్ చేయడం లేదా ఫ్రీజ్ అయిన నగదును విడుదల చేసే చర్యలు చేపడతారని వివరించారు. అలాగే సైబర్ మోసాలకు గురైన బాధితులకు కోల్పోయిన నగదును త్వరితగతిన పునరుద్ధరించేందుకు ఎంఆర్ఎం మాడ్యూల్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. రూ.50,000 లోపు అర్హత కలిగిన ఫ్రీజ్ అయిన మొత్తాన్ని కోర్టు ఉత్తర్వులు లేకుండానే, నిబంధనల ప్రకారం పరిశీలన అనంతరం బాధితులకు తిరిగి అందించే అవకాశం ఈ విధానంలో ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ...

జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల సైబర్ వారియర్స్ జిఆర్ఎం, ఎంఆర్ఎం మాడ్యూళ్లను సమర్థవంతంగా వినియోగించి ప్రజల వినతులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. బ్యాంకులు, దర్యాప్తు అధికారుల తో సమన్వయం పెంచి సైబర్ నేరాల బాధితు లకు వేగంగా న్యాయం అందేలా చర్యలు తీసుకో వాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సైబర్ సెల్ సిఐ జితేందర్, పోలీసు అధికారులు, సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

## జిల్లాలో సుమారు 87 రకాల కలపయేతర ఉత్పత్తులు...

- ఎంఎస్పి సవరణతో గిరిజనులకు మెరుగైన ఆదాయం లక్ష్యం

- పాల్గొన్న భద్రాద్రి సర్కిల్ ప్రధాన అటవీ సంరక్షణాధికారి భీమానాయక్

**లక్ష్మీ మ్రదేవిపల్లి, జూలై 8 ప్రభాతవార్త:**

కలపయేతర అటవీ ఉత్పత్తుల (ఎంఎఫ్పి) కనీస మద్దతు ధర (ఎంఎస్పి) సవరణ, విలువవృద్ధి, మార్కెటింగ్, గిరిజన కుటుంబాల జీవనోపాధి బలోపేతం అంశాలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా అటవీ కార్యాలయంలో కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టీఆర్ఐఎఫ్ఈడి, టీఈఅర్ఐ, కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహించాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాద్రి సర్కిల్ ప్రధాన అటవీ సంరక్షణాధికారి (సీసీఎఫ్) డాక్టర్ డి. భీమా నాయక్ మాట్లాడుతూ... జిల్లాలో సుమారు 87 రకాల కలపయేతర అటవీ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నప్పటికీ అవగాహన, మార్కెట్ సదుపాయాల కొరతతో వాటి సేకరణ పరిమితంగా ఉందన్నారు. శతావరి వంటి అధిక డిమాండ్ ఉన్న ఉత్పత్తుల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మధ్యవర్తుల కారణంగా సేకరణదారులకు గిట్టుబాటు ధరలు అందడం లేదని, ప్రస్తుతం జీసీసీ ద్వారా కేవలం 12 రకాల ఉత్పత్తులనే కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ, జిల్లాలో సుమారు 35 శాతం జనాభా గిరిజనులేనని, వారి జీవనోపాధి ప్రధానంగా అడవులపై ఆధారపడి ఉందన్నారు. అటవీ శాఖ సుస్థిర సేకరణ, విలువవృద్ధి, ప్రాసెసింగ్, మార్కెటింగ్‌కు ప్రాధాన్యం ఇస్తూ టీఆర్ఐఎఫ్ఈడి, జీసీసీ, వన్ ధన్ వికాస్ కేంద్రాలు, వన సంరక్షణ సమితులతో సమన్వయం చేస్తోందన్నారు. లీళీశి ప్రయోజనాలు నిజమైన సేకరణదారులకు అందేలా చర్యలు కొనసాగుతున్నాయని



చెప్పారు. టీఆర్ఐఎఫ్ఈడి, ఉప సంచాలకులు శివ బసవన్న మాట్లాడుతూ... రాష్ట్రంలో 70 వన్ ధన్ వికాస్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విలువవృద్ధి, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. టీఈఅర్ఐ అదనపు సంచాలకులు సయ్యద్ ఆరిఫ్ వలీ మాట్లాడుతూ... కలపయేతర అటవీ ఉత్పత్తుల సుస్థిర సేకరణ, గిట్టుబాటు ధరలు, విలువవృద్ధి ద్వారా గిరిజనుల ఆదాయాన్ని పెంచడమే ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని వివరించారు. కార్యశాలలో కలపయేతర అటవీ ఉత్పత్తుల సేకరణ విధానం, ఎంఎస్పి సవరణ, మార్కెటింగ్ సమస్యలు, విలువవృద్ధి అవకాశాలు, గిరిజన కుటుంబాల ఆర్థికాభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, టీఆర్ఐఎఫ్ఈడి, టీఈఆర్ఐ, జీసీసీ ప్రతినిధులు, వన సంరక్షణ సమితుల సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కలపయేతర అటవీ ఉత్పత్తుల సేకరణదారులు పాల్గొన్నారు.



## మంత్రి తుమ్మల చిత్రపటానికి పాలాభిషేకం

- సాగర్ ఆయకట్టుకు సీతారామ భరోసా

**కల్లూరు, జులై 8, ప్రభాతవార్త:**



పట్టణంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు తుమ్మల అభిమానులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కల్లూరు మండల తుమ్మల అభిమానులు మాట్లాడుతూఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి లో వరద ప్రవాహం సాగుతున్న దృష్ట్యాసీతారామ ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేసి రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి నీళ్లు వైరా రిజర్వాయర్ కు తరలించాలని నీటి పారుదల శాఖ అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేసినందుకు మాకు చాలా సంతోషకరంగా ఉన్నది అదే విధంగా తుమ్మల ఒక రైతుగా రైతులను దృష్టిలో పెట్టుకుని రైతులకు కావలసిన సాగునీరు రైతులకు అందించడమే లక్ష్యంగా చేసుకొని రైతులను ఆదుకున్న అపర భగీరథుడు తుమ్మల అని వారు అన్నారు. సాగర్ మెయిన్ బ్రాంచ్ కెనాల్ లోకి చేరే గోదావరి నీళ్లు 13 కిలో మీటర్ల దూరం కాలువ లో వెనక్కు నడిపించి ఎస్కేప్ లాకులు నుంచి గోదావరి జలాలు వైరా రిజర్వాయర్ కు రేపు మధ్యాహ్నం వరకు చేరనున్నాయని తెలిపిన మంత్రి తుమ్మల తెలియజేశారు అని ఈ సందర్భంగా ఆయనకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, భాగం నీరజా చౌదరి, పసుమర్తి చందర్రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోటు అర్జున్ రావు, కల్లూరు టౌన్ అధ్యక్షులు ఉస్మాన్, పోట్రూ సత్యం, చిత్తలూరి నరేష్,శ్రీనివాసరావు, తెలుగుదేశం నాయకులు జాస్తి శ్రీనివాసరావు, పెద్ద బోయిన రాము, కాకర్ల రంగారావు, లాయర్ శ్రీనివాసరావు,వి నాయకులు కౌన్సిలర్స్ నాయకులు, తుమ్మల అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జన్మదిన వేడుకలు

**ములకలపల్లి, జులై 8 (ప్రభాతవార్త):**

అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ జన్మదిన వేడుకలు ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి జహీరుద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకుడు, ములకలపల్లి మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి మాట్లాడుతూ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఆయనకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని భగవంతుణ్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కొర్సా చంద్రలేఖ, కుంజా వినోద్, మడకం రవి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్, జిల్లా కార్యదర్శి అనుమోలు నరసింహారావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పాలకుర్తి రత్నభూషణం, మాజీ మండల అధ్యక్షుడు



పేటిటి నరసింహారావు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కరుటూరి కృష్ణ, మండల కాంగ్రెస్ బీఎల్ఏ కోఆర్డినేటర్ సురభి రాజేష్, అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాలకుర్తి సుమిత్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జానీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాలకుర్తి రవి, సోషల్ మీడియా అధ్యక్షులు కోండ్రు భాస్కర్, పూనెం వెంకట్‌తో పాటు మండల కాంగ్రెస్ నాయకులు గాడి తిరుపతిరెడ్డి, కొమ్మిరాజు శ్రీనివాస్, దేవళ్ళ బిక్షం, మీడియం నారాయణ, శనగపాటి రవి, సాదం శీను, కొప్పుల రాంబాబు, సిహెచ్ రామాచారి, యువజన కాంగ్రెస్ నాయకులు వెల్కమ్ వెంకట్, గుంటూరు కృష్ణ, నరి మేకల తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ జయంతి వేడుకలు

**ఖమ్మం జూలై 8, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77 వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,టి పి సి సి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, వేజండ్ల సాయి కుమార్,మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, లతో మరియు శ్రేణులతో కలిసి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ..రాజశేఖర్ రెడ్డి గారు 6 సార్లు శాసనసభ సభ్యులుగా,4 సార్లు లోక్ సభ సభ్యులుగా మొత్తంగా 10 సార్లు



ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా నాయకుడని, 2004 నుండి 2009 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 14 వ ముఖ్యమంత్రిగా పనిచేశారని, వారి పాలనలో ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం, ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందారని వారి ఆశయాలను కొనసాగించటమే మనం వారికిచ్చే నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర ఎస్ సి సెల్ కన్వీనర్ దర్జీ చిన్నారావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు తూములూరి లక్ష్మీ నరసింహారావు, కిలారు అనిల్ కుమార్, కొట్టే రాజశేఖర్, దామా స్వరూప, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్ ,తాళ్లూరి హనుమంతరావు నగర కాంగ్రెస్ నాయకులు కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, గడ్డం వెంకటయ్య, ధోన్ వాన్ వెంకట్రావు నాయక్, నూకారపు వేంకటేశ్వరరావు, రజీ భాయ్, ఆజ్గర్, ఫరీద్ ఖాద్రి, పురుషోత్తం, పంది రాజు గౌడ్, చంద్రిక, శ్రీనివాస్, గడ్డికొప్పుల ఆనందరావు, కిరణ్, బెజ్జం గంగాధర్, లెనిన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## దోన్నతి పొందిన కామేపల్లి గ్రంథ పాలకురాలు లలిత కుమారికి ఘన సన్మానం

**22 ఏళ్లుగా అందించిన సేవలు అభినందనీయం**

**లైబ్రేరియన్ వృత్తికే వన్నె తెచ్చి ఆదర్శంగా నిలవడం ప్రశంసనీయం**

**సర్పంచ్ అజ్మీర బుల్లి హరినాయక్, ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి, ఏవో తారా దేవి, మల్లెల రవీందర్**

**పండుగ వాతావరణం లో ఆత్మీయ వీడ్కోలు**

*కామేపల్లి, జూలై 8 ప్రభాతవార్త:*

కామేపల్లి శాఖ గ్రంథాలయంలో గ్రంథ పాలకురాలుగా 22 ఏళ్ల పాటు బాధ్యతా యుతంగా సమర్థవంతంగా విధులు నిర్వ హించి వృత్తికే వన్నె తెచ్చి ఆదర్శంగా నిలిచిన ఎస్.లలిత కుమారి ని బుధవారంప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, పాఠకులు, అధికారులు, ఉద్యోగులు శాలువా కప్పి ఘనంగా సన్మానించి వారి సేవలను ప్రశంసించారు.గ్రేడ్ 2 పదోన్నతి పొంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా కేంద్ర గ్రంథాలయం కు బదిలీ అయిన సందర్భంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో నూతన లైబ్రేరియన్ ఎం.నవీన్ కుమార్ అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని



గ్రామస్తులు, పాఠ కులు, ప్రజా ప్రతిని ధులు, అధికారులు, ఉద్యోగులు పండుగ వాతావరణం లో నిర్వహించారు.ఈ సంద ర్భంగా సర్పంచ్ అజ్మీర బుల్లి హరినాయక్, ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి, మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి, సింగరేణి ఎంపీవో మల్లెల రవీందర్,ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు వినోద్, రషీద్, కామేపల్లి, ఆర్యేపురం పంచాయతీ కార్యదర్శులు నరసింహ, నాగలక్ష్మి ్మ శాలువా కప్పి పూలమాలలతో ఘ నంగా సన్మానించి లలిత కుమారి అందించిన సేవలను ప్రశంసించారు.అదే విధంగా మాజీ సొసైటీ డైరెక్టర్ అంతోటి అచ్చయ్య, మాజీ సర్పంచ్ అజ్మీర హరినాయక్, సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి రాము,గ్రామ పెద్దలు పోలూరి రామచంద్రయ్య, కొమ్మినేని భద్రయ్య అజ్మీర రాజు నాయక్,పాఠకులు బైరోజు శ్రీనివాసాచారి, కేశగాని ప్రసాద్, దీవెల రంగయ్య, జల్లి రాములు,భాగం వెంకటయ్య, పోలూరి కళావతి, వీరపనేని సుజాత, రుక్మిణి, తులసి కూడా శాలువా కప్పి లలిత కుమారి ని సన్మానించారు.గ్రంథాలయ సమగ్ర అభివృద్ధికి, పాఠకులకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు, విజ్ఞానము పెంపొందిం చేందుకు ఆమె అందించిన సేవలు మరు వలేనివని అన్నారు.ఘనంగా నిర్వహిం చిన ఈ ఆత్మీయ వీడ్కో లు, సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పేరసాని వెంకటేశ్వర్లు, మూతి ముత్తయ్య, వీరబోయిన మదారు,కిషన్, చిప్పలపల్లి పుల్లయ్య, వర్ల ఇసాక్, వీరపనేని నాగయ్య, ప్రముఖ సామాజిక వేత్త, జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత చిలుముల రమేష్, అజ్మీర కుమార్, రవితదితరులు పాల్గొన్నారు.22 ఏళ్ల పాటు తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి లలిత కుమారి ప్రత్యేక కృత ్జ్ఞ తలు తెలిపారు.అందరూ అందించిన సహకారం ను ఎ న్నటికీ మరువ లేనని పేర్కొన్నారు.తాను కూడా బాధ్యతగా పనిచేసి గ్రంథాలయాన్ని అభి వృద్ధి చేయడం జరుగుతుందని నూతన లైబ్రేరియన్ నవీన్ కుమార్ అన్నా రు.తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## సర్ లోపాలను గుర్తించి సరి చేయండి

**జూమ్ సమావేశంలో పార్టీశ్రేణులకు ఎమ్మెల్యేకవ్వంపల్లి దిశానిర్దేశం**

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (సర్) పై అప్రమత్తంగా ఉంటూ లోపాలను గుర్తించి సరిచేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన కాంగ్రెస్ పార్టీకి చెందిన బీఎల్ఏలు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్, జిల్లా, రాష్ట్రస్థాయి నాయకులతో జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల సంఘం చేపడుతున్న సర్ ప్రక్రియ లో అర్హుడి ఒక్క ఓటు కూడా తొలగింపునకు గురి కాకూడదని, అలాగే అనర్హుడి పేరు కూడా చేరకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.బీఎల్ఏలతో కలిసి ప్రతి బూత్‌లో ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన సూచించారు.

## ఇక్కడ రహదారుల ఆక్రమణలు మామూలే

**మొద్దు నిద్రలో ఆర్ అండ్ బి శాఖ**

**డ్రైనేజీలు దాటి వచ్చిన ఆక్రమణలు**

**స్టేషన్ రహదారిలో ట్రాఫిక్ జామ్ సమస్య**

*కారేపల్లి, జులై 9 మీ వార్త ప్రతినిధి:*

రహదారులను పరిరక్షి ంచాల్సిన ఆర్ అండ్ బి శాఖ మొద్దు నిద్రపోతుంటే ఆక్రమణదారులు యదేచ్ఛగా తమ నిర్మాణాలు కారేపల్లి ప్రధాన రహదారి మార్గంలో కొనసాగిస్తున్నారు . రహదారుల హద్దులు దాటి నిర్మాణాలు కొనసాగిస్తున్న ప్రేక్షక పాత్రలో గ్రామపంచాయతీ వ్యవహరించడం సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. ఇకపోతే రాజీవ్ సెంటర్ అంబేద్కర్ సెంటర్ల వద్ద గతంలో ఉదయం సాయంకాలం పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చేపట్టే వారు. ప్రస్తుతం రహదారులపై వాహనాలు నిలిచి ఉన్న పట్టించుకోకపోవడం విచారకరం. కారేపల్లి రహదారి దుస్థితి చూసి గతంలో ఎంపీడీవో చంద్రశేఖర్ చొరవతో డ్రైనేజీ పూడికతో పాటు అక్రమ నిర్మాణాలు తొలగించిన విషయం విధితమే అయితే గ్రామపంచాయతీ సరైన చర్యలు తీసుకోకపోవడం ఆర్ అండ్ బి అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం ఎప్పటిలాగే రహదారి ఆక్రమణలు షరామాములు అయిపోయాయి ప్రతినిత్యం రద్దీగా ఉండే కారేపల్లి రైల్వే స్టేషన్ కు వెళ్లే రహదారి మార్గంలో కూరగాయల దుకాణాలు చిరు వ్యాపారులు రహదారి మార్గంపైనే విక్రయాలు రైలు ప్రయాణం నిమిత్తం వెళ్లే ప్రయాణికులు కొనసాగిస్తుండడంతో వాహనాల రాకపోకలు పాదచారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. రహదారులపై ఆక్రమణలను తొలగించాల్సిన పంచాయితీ సిబ్బంది నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తూ ఉదాసీనత గా వ్యవహరించడంలోని ఈ సమస్య ఉత్పన్నమవుతుందని విమర్శలు వస్తున్నాయి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి ప్రతిరోజు గ్రామ పంచాయతీల నుండి వందలాది మంది ప్రజలు ఇతర ప్రాంతాల వారుస్టేషన్ బజార్ మార్గాన్ని ప్రయాణించాల్సి వస్తుంది ఇకపోతే రహదారి మార్గంపైనే వాహనాలు నిలిపివేయడంతో పాటు కొనుగోలు చేసే వ్యక్తులతోర విపరీతంగా రద్దీ ఏర్పడుతుంది గత కొన్ని నెలల క్రితం ఈ మార్గంలో డ్రైనేజీ ఆక్రమణలు తొలగించడంతోపాటు రహదారి మార్గంపై దుకాణాలను తొలగించిన క్రమంలో రాకపోకలకు మార్గం సుఖమమైంది అయితే ఇటీవల రాజీవ్ విగ్రహం కూడలి పరిస్థితి దారుణంగా తయారైంది. ప్రధాన రహదారి మార్గం పైనే నేమ్ బోర్డులు ఏర్పాటు సంబంధిత దుకాణదారుల వస్తువులను లైన్ లో ఉంచటం ప్రధాన సమస్యగా మారింది. ఇకపోతే రాజస్థాన్ హోటల్ వద్ద రహదారి మార్గం పైనే మోటార్ సైకిల్ పార్కింగ్ కూరగాయల దుకాణాలు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నేడు నెలకొంది. డ్రైనేజీ దాటి కూల్ డ్రింక్ ట్రేలు దుకాణాల మందు కట్టడాలు డ్రైనేజ్ దాటి ఏర్పాటు చేశారు ఇకపోతే ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లా పరిషత్ పాఠశాల ముందు భాగంలో మరల బండ్లు ఏర్పాటు చేసి వ్యాపార కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. పాఠశాల కాలేజీ రహదారి ముందు ప్రతినిత్యం వందలాది మంది విద్యార్థులు కాలేజీకి వెళ్తూ ఉంటారు దీంతో మరొకసారి రహదారి మార్గం పై ప్రయాణం కష్టతరంగా మారింది కాగా హై స్కూల్ ఎదురుగా ఇవాళ డ్రైనేజీ పరిసరాల్లో పైప్ లైన్ ఏర్పాటు చేయడంతో చెత్తాచెదారం అడ్డుగావచ్చి డ్రైనేజీ వాటర్ నిలిచిపోతుంది దీంతో ఈ ప్రాంతాల్లో దోమల తీవ్రత అధికం కావడంతో పాటు దుర్గంధం వెదజల్లుతుంది ఈ పరిస్థితి ఇలా ఉంటే రహదారులు భవనాల శాఖ సిబ్బంది గానీ పర్యవేక్షి ంచాల్సిన గ్రామపంచాయతీ అధికారులు సరౌన చర్యలు తీసుకోకపోవడమే ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని వివర్శలు వస్తున్నాయి కనీసం జరిమానాలు వేయటం కూడా గ్రామపంచాయతీ విస్మరించిందంటే అర్థం చేసుకోవాలి ఇటీవల అసెంబ్లీ ఎన్నికలకు ముందు పలువురు ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో గతంలో మాదిరాగానే మరలా రహదారిపైకి ఆక్రమణలు వస్తూనే ఉన్నాయి. ఇప్పటికైనా మండల అధికారులు రాజీవ్ సెంటర్స్ కూడలి గ్రామపంచాయతీ జోక్యం చేసుకొని డ్రైనేజీల అక్రమణను స్టేషన్ బజారు రహదారి మార్గంలో వాహనాల కలగకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.





## రైతు ఆశీర్వాద సభ కు రైతులను తీసుకురావాలి వైరా ఎమ్మెల్యే

*కారేపల్లి జూలై 9 ప్రభాతవార్త*

ఈనెల 10తారీఖున చింతకాని మండలం జగన్నాథపురం క్రాస్ రోడ్డు లోజరిగే రైతుఆశీర్వాద సభనువిజయవంతం చేయాలనీ వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు,.సింగరేణివ ండలలఅధికా రులు,ప్రజ





ాప్రతినిధులతో అప్పయిగూడెం రైతువేదికలోసన్నాహక సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరు ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ సభను విజయవంతం చేయాలనీ కోరారు., రైతులకు చెప్పిన మాట ప్రకారం ఖరీఫ్ సీజన్ రైతుబం దుపెట్టుబడి సహాయాన్ని వారి వ్యక్తిగతఖాతాలకు జమచేయడం జరుగుతుందని తెలిపారు, ఈసమావేశంలో రాష్ట్రగిడ్డంగుల సంస్థ చైర్మన్రాయలనాగేశ్వరావు,సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్, మండల అధికారులు తహసీల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడీఓ పద్మావతి,ఎంపీవో రాజేంద్రప్రసాద్, ఏ ఓ అశోక్ కుమార్,సెర్పఏపీ ఎంవెంకటేశ్వర్లు, యస్.ఐ,గోపి, కాంగ్రెస్ పార్టీమండలఅధ్యక్షులురాంబాబు, జిల్లానాయకు లురామ్మూర్తి _నాయక్,చంద్రప్రకాష్,సురేందర్ మనియర్,మండల సర్పంచ్ లు రంజిత్ కుమార్,టోనీ,హీరాలాల్, రాందాస్, రాఘవులు,కిరణ్ కుమార్,వెంకటేశ్వర్లు, వీరాస్వామి,ఎల్లయ్య, బాలు, ఏ ఈ ఓ లు, పంచాయతీ కార్యదర్శులు, జిపిఓ లు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద సభ పోస్టర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

*వైరా టౌన్ జూలై 8 (ప్రభాతవార్త)*

వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్, రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈనెల 10వ తేదీన చింతకాని మండలం జగన్నాథపురం లో జరిగే రైతు ఆశీర్వాద సభను విజయవ ంతం చేయాలి అని కోరారు. ఈ సందర్భంగా రైతు ఆశీర్వాద పోస్టర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమ ప్రభుత్వం జూన్ 30వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పంటల పెట్టుబడి కోసం 9000 కోట్ల నిధులు విడుదల చేశారు అని అన్నారు. ప్రతి రైతుకు రైతు భరోసా నిధులు అందజేస్తాం అని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల కాలంలో 36వేల కోట్లు నిధులు విడుదల చేసింది అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు రాష్ట్రంగా మార్చింది ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని బడుగు బలహీన వర్గాల వారికి అన్ని విధాలుగా సహకారం అందిలాగా కృషి చేస్తానని ఎమ్మెల్యే అభిప్రాయం వ్యక్తం చేశారు.

